లోపలి పేజీల్లో...



కాలం ముద్రలు...తపాలా బిళ్లలు...

ప్రజాశక్తి
ఆదివారం అనుబంధం
21 ఆగస్టు, 2011

ENTERED

నాటి హీరో షమ్మీ

హ్యాపీ బర్త్‌డే

(2011 ఆగస్టు 21 నుంచి 2011 ఆగస్టు 27 వరకు)

డి. తేజస్వి
ఆగస్టు-22
సైదమ్మ-వీరయ్య
ఓగోడు-నల్లగొండ

ఎన్. చరణ్‌కుమార్
3సం॥, ఆగస్టు-26
జ్యోతి-వెంకటాచారి
బాలెంల-నల్లగొండ

ఎ. నిషాంత్-భవాని ప్రసాద్
3సం॥, ఆగస్టు-21
రాధ-దాము
ఐరాల-చిత్తూరు

బి. భవ్యశ్రీ
1సం॥, ఆగస్టు-21
స్వాతి
నాగరాల-గుంటూరు

టి.పి.వి. సాయికుమార్
5సం॥, ఆగస్టు-26
పద్మావతి-శ్రీనివాసరావు
సత్తెనపల్లి-గుంటూరు

బి. మేఘన
8సం॥, ఆగస్టు-23
మణిశ్రీ-బాలకిషన్
సింగాపూర్-రంగారెడ్డి

ఎం. ఈశ్వర్
7సం॥, ఆగస్టు-24
వినోద-జైల్‌సింగ్
కుసుమంచి-ఖమ్మం

కె. అనూదీప్
ఆగస్టు-21
పద్మ-నాగేశ్వరరావు
గుంటూరు

ఎన్. శ్రీనందన్
3సం॥, ఆగస్టు-2008
అలివేలు-యాదగిరి
కరీంనగర్

వి. వానవి హరిప్రియ
2సం॥, ఆగస్టు-2009
తిరుమల-రామకృష్ణ
మైలవరం-కృష్ణా

లహరి
3సం॥, ఆగస్టు-23
అఖిల-అనిల్
లంగర్‌హౌజ్-హైదరాబాద్

కె. హాసిని
2సం॥, ఆగస్టు-25
పావనేశ్వరి-నవీన్‌చంద్ర
నరసరావుపేట-గుంటూరు

ఎన్. గాయిత్రి
9సం॥, ఆగస్టు-22
సరస్వతి-వెంకటేష్
పిఠాపురం-తూ॥గో

జి. నమీర
9సం॥, ఆగస్టు-24
సుజాత-నరసింహారావు
విజయవాడ

ఎన్.ఎన్.వి. ప్రసాద్
1సం॥, ఆగస్టు-27
నర్మద-నర్సింహ
గట్టు-మ॥నగర్

నత్యశివాని
4సం॥, ఆగస్టు-2007
లక్ష్మీకళ్యాణి-రాజశేఖర్
రణస్థలం-శ్రీకాకుళం

ENTERED

మనలో మాట

తమదాకా వస్తే...



'గాల్లో దీపం పెట్టి దేవుడా నీదే భారం అంటే కుదర్దు. దీపం ఆరిపోకుండా ఉండాలంటే అరచేతులు అడ్డం పెట్టాలి.' అని అనుభవంలోంచి ప్రవచించారు మన పెద్దలు. ఎవరే వేదాంతం వల్లించినా చివరాఖరికి చేరాల్సింది ఆచరణలోకే! దాన్లో ఎలాంటి తర్కానికీ తావు లేదు. 'జగమంతా మిథ్య' అని చెప్పిన పెద్ద స్వామి కూడా మదపుటేనుగు ఘీంకరిస్తే- పరుగెత్తారు. తాను చెప్పిన వేదాంతాన్నీ ఆ సమయంలో గట్టుమీద పెట్టారు. అనుసరించలేకపోయారు. సందేహించిన శిష్యబృందానికి మాత్రం- మళ్లీ 'గజం మిథ్య.. పలాయనం మిథ్య' అని చెప్పారు. చెప్పేది, షో చేసేది ఏదైనా తనదాకా వచ్చేసరికి అందరూ భౌతికవాదులే. లేదంటే మాడు పగిలిపోతుంది. పరలోక పుణ్యాల గురించి ప్రవచించే బాబాలంతా ఇహలోక సౌఖ్యాలను దర్జాగా స్వీకరిస్తారు. నిర్లజ్జగా అనుభవిస్తారు. ఏసీ గదులు, బెంజ కార్లు, పట్టువస్త్రాలు, నేలపై రత్న కంబళ్లు, ధగధగలాడే దీపకాంతులు. ఇలా చెప్పకుంటూ పోతే వారి భోగాల జాబితా చాంతాడంత. కౌపీన స్వాములకు కూడా కోట్లకు కోట్ల ఆస్తులుంటాయి సుమా. ఈ బాపతంతా సర్వభోగాలూ అనుభవించడం వంటివి చేస్తూనే- సర్వసంగ పరిత్యాగాల గురించి ప్రబోధిస్తారు! స్వర్ణ తులాభారాలు చేయించుకొంటారు. ప్రతి దానికీ రేటు పెట్టి వసూల్ చేసుకొంటారు. పైసాలోనే పరమాత్ముడు నాయనా అని చెప్పకనే చెప్పేస్తారు.

ఇక భక్తజనం సంగతి చూద్దాం. ఒకాయనకు ఈ మధ్య పీకలమీదికొచ్చింది. బెదరలేదు. అంతా ఆ దేవుడే చూసుకొంటాడు అని ప్రకటించాడు. వారం తిరిగిందో లేదో న్యాయం కోసం సుప్రీంకోర్టుకు వెళ్తానన్నాడు. దేవుడిని గట్టున పెట్టి కోర్టు మెట్లు ఎక్కాడు. తన దాకా వస్తే అందరూ భౌతికవాదులే. అధినేత్రిగారేమో ఆరోగ్యం కోసం అమెరికా వెళ్లారు. అంతేవాసులు హోమాలూ యజ్ఞాలూ, పూజలూ, భజనలూ విరామం లేకుండా నిర్వహిస్తున్నారు. ఈ ఆర్భాటమంతా మీడియాకెక్కేట్లు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆ విషయంలో పక్కా భౌతికవాదులన్నమాట. మరో విషయం! వీళ్లలో ఎవరైనా జబ్బు పడితే పూజలు, మంత్రాలను మాత్రమే నమ్ముకొని కూర్చోరు. ఆరోగ్యం కోసం అత్యాధునిక ఆసుపత్రులనూ, అత్యంత నిపుణులైన వైద్యులనే ఆశ్రయిస్తారు. రాళ్లూ రప్పలూ, రుద్రాక్షలు, తాయెత్తులూ, రక్షణ కవచాలు గట్రా పాతికా పరకా దశలనెప్పుడో దాటేశాయి. వాటిని నమ్ముకొనేవాడి సంగతేమిటోగానీ అమ్ముకొనేవాడికి మాత్రం కోట్లకు కోట్లు. పేరుమోసిన యాక్టర్లతో యాడ్ ఫిల్ములు. మహాత్ముల గురించి నమ్మబలికే నటీనటులు తమకు కష్టమొస్తే కన్పించేదీ ఆస్పత్రిలోనే సుమా...

★

ఈ సంచికలో....

టపా	...	2
ఎవరిగోల వారిది	...	3
కవిత్వమ్	...	4
తెలుసుకుందామా	...	6
సినిమా కబుర్లు	...	10
అట్టమీది కథ	...	14
వికాసం	...	20
కొత్తపుస్తకాలు	...	21
బాలనేస్తాలు	...	22
మాటల కోట	...	24

ఇంకా...

ఈ పేజ్ ... 8
దూసుకెళ్తున్న ఈ - షాపింగ్

రుచి ... 11
చేపల స్పెషల్స్





ఆ ఇల్లు
అచ్చంగా
అంబర చుంబితం ...12

కథ ... 18
నిజమే కల!



చెప్పేదొకటి...

అశాస్త్రీయ గ్రంథాలు, మూఢత్వమే బాబాలకు, స్వాములకు పెట్టుబడి. లక్షలకోట్ల ఆదాయం, సువిశాల భవంతులు, కళ్లు చెదిరిపోయే ఆభరణాలు, విలాసాలు, వినోదాలన్నీ వాళ్ల కనుసన్నల్లో వుంటాయి. భక్తులకు మాత్రం అంతా మిధ్య అని చెప్తుంటారు. 'స్వాములోరి సామ్రాజ్యాలు' కవర్‌స్టోరీ విజ్ఞానదాయకంగా వుంది. ఈ సంస్థల కార్యకలాపాలపై ప్రభుత్వ శాఖల పర్యవేక్షణ లేదు. అక్రమాలు, హత్యలు, మిస్సింగులు అనుమానాలు, లైంగిక దాడులు వంటివన్నీ అక్కడ జరుగుతాయి. ఇవి రాజ్యాంగేతర శక్తులుగా, ప్రత్యేక సామ్రాజ్యాలుగా కొనసాగుతున్నాయి. న్యాయవ్యవస్థ వీటిని పట్టించుకోవడం లేదు. ఇటువంటి సంస్థలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి. ఈ అంశంపై కవర్‌స్టోరీ అందించిన కె.ఎల్.కాంతారావుగారికి అభినందనలు.

టి. శ్రీరామమూర్తి, విశాఖ.

చక్కని ఇంటర్వ్యూ

'పెట్' కథ బాగుంది. ఇది చదువుతుంటే మా ఇంట్లో జరిగిన ఓ సంఘటన జ్ఞాపకపమొచ్చింది. కాంతారావుగారి వ్యాసం విజ్ఞానదాయకంగా, ఆలోచనాత్మకంగా వుంది. బొమ్మలుకూడా తగినట్లుగా వున్నాయి. రెంటాలగారు వారం వారం సినిమా విశేషాలు ఇస్తున్నా ఈ వారం విశ్వనాథ్ ఇంటర్వ్యూ చక్కగా వుంది. దాదాపు సమాచారం అంతా ఇచ్చేశారు. వారివి క్రమం తప్పకుండా చదువుతుంటాను. స్నేహబంధం కూడా సందర్భానుగుణంగా వుంది. పుస్తకమంతా చదివించేలా శ్రద్ధ తీసుకుంటున్నందుకు అభినందనలు.

పుప్పాల కృష్ణమూర్తి, నల్గొండ.

మన రాష్ట్రానికీ అలాంటి లోకాయుక్త...

నువ్వుల వంటలు బాగున్నాయి. మంచి స్నేహితులు ఎక్కడున్నా, ఎంత దూరంలో ఉన్నా ఆ స్నేహం కలకాలం నిలుస్తుంది. కె.విశ్వనాథ్ సుచరిత్రుడు. మూఢత్వం, మూఢవిశ్వాసాలు అంతమొందించాలి. కర్ణాటక రాష్ట్రంలోని సమర్థవంతమైన లోకాయుక్త మన రాష్ట్రానికి కూడా వస్తే ఇక్కడి అవినీతి రాజకీయ నాయకులూ ఇంటిదారి పడతారు.

వాస్తు రామచంద్ర, నెల్లూరు.

'అమ్మమ్మ' గురించి చదవాలనిపించింది

అట్టమీదికథ 'స్వాములోరి సామ్రాజ్యాలు'లో దొంగస్వాముల బండారాన్ని లెక్కలతో సహా బట్టబయలు చేశారు. గద్ద కోడిపిల్ల కథను అందించిన యెన్నం ఉపేందర్ గారికి అభినందనలు వ్యాయామమే ఆరోగ్యానికి అసలైన భరోసా అని వికాసం ద్వారా అర్థమైంది. 'బాలనేస్తాలు' పేజీ మంచి కాలక్షేపాన్నిస్తోంది. సినీతారల ఆడవేషాలు బాగున్నాయి. స్నేహ బంధంలోని మాధుర్యాన్ని బాసు అందించిన 'తెలుసుకుందామా' చూపింది. 'ఈ పేజ్' ఎన్నో విషయాలను అందిస్తూ ప్రయోజనాత్మకంగా ఉంటోంది. 'సినిమా కబుర్ల'లో కళాతపస్వి కె. విశ్వనాథ్ గారితో ముఖాముఖీ ప్రచురించడం బాగుంది. 'చూద్దామా'లో ఆల్ప్సు అందాలు... కనువిందు చేశాయి. 'మా అమ్మమ్మ కథ' రివ్యూ చదువుతుంటే ఆ పుస్తకం ఎప్పుడెప్పుడు చదువుదామా అనిపించింది. శేఖర్ గారి కార్టూన్లు నవ్విస్తున్నాయి. 'మనలో మాట' నేటి రాజకీయ పరిస్థితుల్ని ప్రతిబింబించింది.

నేమాన సుభాష్‌చంద్రబోస్, శ్రీకాకుళం.

విజ్ఞానాన్నందించే వ్యాసాలు

'స్వాములోరి సామ్రాజ్యాలు' కవర్ స్టోరీ ఆకర్షణీయంగా ఉంది. ప్రజల్లోని మూఢనమ్మకాలను



సొమ్ము చేసుకొని మోసం చేసే చీకటి సామ్రాజ్యాన్ని చక్కగా వివరించారు. రచయితకు అభినందనలు. వారు పత్రికలకే పరిమితం కాకుండా విద్యార్థుల పాఠ్యగ్రంథ రచనలో ఎన్.సి.ఇ.ఆర్.టి సంస్థ నిర్వహించే వర్క్‌షాపులో పాల్గొంటే రాష్ట్రవిద్యార్థులందరికీ శాస్త్రీయ భావాలను ప్రసరింపచేసే అవకాశముంటుంది. వీలైనంత వరకూ ఇటువంటి వ్యాసాలను ఎక్కువగా ప్రచురిస్తూ ప్రజల్ని విజ్ఞానవంతుల్ని చేస్తారని ఆకాంక్షిస్తున్నాను.

అన్నెపు పాపారావు, శ్రీకాకుళం.





అసలే ఆర్థిక మాంద్యం! 'ఇల్లు ఇర్కటం, ఆలి మర్కటం' అయినపుడు ఎలా ఉండాలి. 'అలా' అనుకోగానే 'ఇలా' 'పుటుక్కుమని' తెంపేస్తే 'ఎంత' బాగుంటుంది? ఖర్చు తడిచి మోపెడైనా ఏళ్లకు ఏళ్లు కోర్టుల చుట్టూ తిరగాలి, చోద్యం గాకపోతే పెళ్లి త్వరగా చేస్తారు గాని, విడాకులు అంత ఆలస్యం ఎందుకు? అంటూ ఇటాలియన్లు 'చిటపట' లాడుతున్నారు. మీకు అంత శ్రమ అక్కర లేదు, 'జంట'గా ఉదయం వచ్చి మధ్యాహ్నానికి సంతకాలు చేసి సాయంత్రానికి 'విడి' గా వెళ్లిపోవచ్చని రుమేనియా లాయర్లు ఆహ్వానిస్తున్నారు. దానికి పలు 'విడాకుల టూరిస్టు ప్యాకేజ్'లు ఉన్నాయి.

పెళ్లి చౌక ! విడాకులు ప్రియం!!

ఇటలీలో విడాకుల కేసులు సంవత్సరాల తరబడి కొనసాగుతాయి. ఖర్చు కూడా ఎక్కువే. ముందు ఐదు సంవత్సరాలు భార్యాభర్తలు విడిగా ఉన్నట్లు రుజువు చేసుకోవాలి. అయితే 'కొత్తకాపురాలు' లేటవుతాయనే ఉద్దేశ్యంతో తరువాత మూడుకు తగ్గించారు. 'ఐరోపా యూనియన్' చట్టం ప్రకారం సభ్య దేశాల జంటలు ఎక్కడైనా విడాకులు తీసుకోవచ్చు. మరో దేశానికి చెందిన వారు రుమేనియాలో ఆరు నెలలు ఒక ఇంట్లో ఉన్నట్లు రుజువు సంపాదించి వెంటనే విడాకులకు దరఖాస్తు చేసుకుంటే ఏడవ నెలలోనే మంజూరు చేసే సౌకర్యం ఉంది. చేతిలో ఐదువేల డాలర్లుంటే చాలు రుమేనియాలో ఇవన్నీ చిటికెలో పని. దీంతో పెళ్లిని పెటాకులు చేసే ఇటాలియన్ లాయర్లు, వివిధ సేవలు అందించే వారు మా 'విడాకుల' కూడును లాగేసుకుంటున్నారని వాపోతున్నారు. 'విదేశాల్లో విడాకుల సౌకర్యం' అంటూ ఇటలీలో అనేక మంది బోర్డులు పెట్టుకొని మరీ 'మూడు పెళ్లిళ్లు- ఆరు విడాకులు' అన్నట్లుగా 'బిజినెస్' చేస్తున్నారు. మూడు సంవత్సరాల తరువాత విడాకులకు దరఖాస్తు చేస్తే ఇద్దరూ ఏకాభిప్రాయంతో ఉంటే ఏడాదిలో 'కొత్త పెళ్లికొడుకు, కూతుళ్లో' అవతారం ఎత్తవచ్చు. ఒకరే గనుక కోరితే కనీసం పదేళ్ల పాటు కోర్టుల చుట్టూ తిరగాలట. కాథలిక్ మతం 'విడాకులను' గుర్తించదు గాని 'వివాహ రద్దు'కు ఓకే చెబుతోంది. ఇటలీలో 1970లో మాత్రమే విడాకులను చట్టబద్ధం చేశారు. అప్పటి నుంచి 'విడాకుల కోసం' ఎగిరి గంతేసేవారు 'ఇబ్బడి ముబ్బడి'గా పెరిగారు. సాక్షాత్తూ దేశ ప్రధాని బెర్లుస్కోనీ గతేడాదే రెండవ పెళ్లి రద్దుకు దరఖాస్తు చేశాడు. నెలకు చెల్లించాల్సిన భరణం 3.8లక్షల డాలర్లుట.

గొల్లుమంటున్న గూగుల్

ప్రత్యర్థులు తనను 'గోలగోల' చేస్తున్నారని 'గూగుల్' గొల్లుమంటున్నది. చైనా 'జుట్టు' పట్టుకోబోయి వల్లగాక 'కాళ్లె బేరా'నికి వచ్చిన విషయం తెలుసు కదా. అలాంటిది ఐరోపాలో 'నమ్మక ద్రోహం' చేసిందని వచ్చిన తొమ్మిది ఫిర్యాదులపై 'ఐరోపా యూనియన్ కాపలా కుక్కలు' దర్యాప్తు చేస్తున్నాయి. ఇవన్నీ ఎందుకసలు తగిన 'పేమెంట్' ఇస్తే 'పేచీ'ని 'మాఫీ' చేస్తాంగా అంటున్నారు 'రాడియా'లు. ఇంటర్నెట్ గాలింపులో తనకెవరూ 'పోటీ' రాకుండా 'గూగుల్' ఒక పథకం ప్రకారం 'గోడ'లు కడుతూ గోతులు తవ్వుతోందని సాక్షాత్తూ మైక్రోసాఫ్ట్ కంపెనీ ఈ ఏడాది మార్చినెలలో ఫిర్యాదు చేసింది. 'అల్లుళ్లకు బుద్ధి చెప్పిన మామలే అడ్డదారి' తొక్కినట్లుగా మైక్రోసాఫ్ట్, ఇంటెల్ కంపెనీలు మాత్రం తక్కువా! 'పోటీ వ్యతిరేక పోకడలు' పోయినందుకు ఇప్పటివరకు వంద బిలియన్ యూరోల 'అపరాధం' చెల్లించి తేలు కుట్టిన దొంగల్లా ఉన్నాయంటూ 'గూగుల్' గుసగులాడింది. మార్కెట్‌ను ఎవరికి వారు 'స్వంతం' చేసుకొనేందుకు పెద్ద సంస్థలు ఎంతకైనా తెగిస్తాయి.

కొరియాలోని శాంసంగ్ సంస్థ తయారు చేసిన గెలాక్సీ 'టాబ్లెట్' ను ఐరోపాలోని ఒక్క నెదర్లాండ్‌లో తప్ప మిగతా దేశాల్లో విక్రయించకూడదంటూ జర్మనీ కోర్టు ఒకటి 'ఆపిల్' కంపెనీకి అనుకూలంగా ఆదేశాలు జారీ చేసింది. అసలు టాబ్లెట్ అంటే ఏమిటో అనుకోకండి. ఫోన్, కెమెరా, కంప్యూటర్ కలిసి ఉన్న చిన్న ఎలక్ట్రానిక్ వస్తువు ఇది. తమ 'ఐఫోన్, ఐపాడ్' లను శాంసంగ్ కాపీ చేసిందని 'ఆపిల్' ఫిర్యాదు చేసింది. తమ ఉత్పత్తులు ఇటీవలి కాలంలో ఆపిల్‌తో పోటీ పడుతున్నాయని, దానికి కావాల్సిన 'చిప్స్'ను మా దగ్గరే కొంటూ 'అక్కసు'తో కోర్టులకు ఎక్కుతోందని శాంసంగ్ 'గుర్రు'గా ఉంది. 'ఆంబోతులు తలపడితే లేగదూడల కాళ్లు విరుగుతాయన్నది' పాత సామెత, ఎలక్ట్రానిక్ వస్తువుల ఉత్పత్తులు తగ్గుతాయని కొత్త సామెతను పుస్తకాల్లో చేర్చాలి.

హిట్లర్ 'యూదు' సంతానమా?

కాదేదీ అమ్మకానికి అనర్హం! నిజానికి అలాంటి కొడుకును కన్నందుకు అతగాడి చివరి రోజుల్లో వారే బతికి ఉంటే? ఏం చేసేవారో తెలియదు. 'నాజీ నియంత హిట్లర్' తలిదండ్రులు క్లారా, అలోయిస్ చిత్ర పటాలను అమెరికాలోని ఒక మిలిటరీ పురాతన వస్తువులను విక్రయించే ఒక వ్యాపారి వేలానికి పెట్టాడు. యూదులను ద్వేషించి వారిని ఊచకోత కోసిన హిట్లర్‌కు యూదు పూర్వరంగం ఉందన్నది ఒక కథ. హిట్లర్ తండ్రి అలోయిస్ ఒక యూదు అక్రమ సంతానంగా చెబుతారు.

మామ్మ సాహసం !!

డయానా యాడ్ వయస్సు 61. క్యూబా నుంచి అమెరికాలోని ఫ్లోరిడాకు 103 మైళ్ల సముద్రాన్ని 60 గంటలలో ఈది రికార్డు సృష్టించేందుకు విఫలయత్నం చేసింది. ఈనెల ఏడున హవానా తీరం నుంచి బయలుదేరి 29 గంటల్లో 50 మైళ్లు ఈదే సరికి డయానాకు ఆస్మా, సముద్రంలో తీవ్రమైన గాలుల కారణంగా తన ప్రయత్నాన్ని విరమించుకున్నట్లు ప్రకటించారు. అయినప్పటికీ ఆమె ప్రయత్నాన్ని అందరూ హర్షించారు. ఇరవై రెండు సంవత్సరాల ఆస్ట్రేలియన్ స్విమ్మర్ సుసాన్ మరోనీ 1997 మే నెలలో 103 మైళ్ల ఈతను జయప్రదంగా పూర్తి చేశారు. అయితే సుసాన్ రికార్డును అధిగమించేందుకు డయానా షార్క్ చేపల నుంచి రక్షణకు ఎలాంటి కవచం లేకుండా ఈదేందుకు ప్రయత్నించింది. తన వయస్సు అరవై పైబడినా ఇంకా ముసలిదాన్నని అనుకోవటం లేదు, అందుకే ఈ ప్రయత్నం చేశా అంటున్నారు. దక్షిణ ఫ్లోరిడాలో పుట్టి పెరిగిన డయానాకు క్యూబా అంటే పిచ్చి అభిమానం. అమెరికా-క్యూబా సంబంధాలను మెరుగుపరచేందుకు తోడ్పడాలని కూడా ఇందుకు పూనుకున్నానని చెప్పారు. వయస్సులో ఉండగా డయానా అనేక ప్రపంచ రికార్డులు సృష్టించింది. మాన్‌హటన్ (న్యూయార్క్)ను ఎనిమిది గంటల్లో ఈత ద్వారా చుట్టివచ్చింది.


దయానా యాడ్

- ఎం. కోటేశ్వరరావు

తెల్లకాగితం సమర్పయామి



మగా ఆడా మగా ఆడా
ఇదే కదా నామకరణం
ఎక్కువ తక్కువ శుక్ల అండాల తేడాతో
సృష్టి సమస్తం ఆద్యంతం.....

సంకలనమో వ్యవకలనమో
గుణకారమో భాగహారమో
సృష్టి సమస్తం గణితం
అన్నాడొక పురాతనజ్ఞాని
కాదు విశ్వం మొత్తం సంధ్యా విస్ఫోటనం
అన్నాడింకో ఆర్యుడు

నిద్రలోనూ అంకెలు లంకెలు
+-X÷ వలయాలు వలయాల్లో
కలలో మాత్రం నిజాలూ
కళ్ల ఎదుట అబద్ధాలూ
అసాధ్యమైంది బహుశా లేదేమో

ఆధ్యాత్మ అణ్వస్త్రాలూ
భూ మండలాన్ని
తలకిందులు చేస్తున్నాయి
దిక్కులు నాలుగో ఆరోపదో
తల చుట్టూ రానో దిక్కుమాలినగోల

తలలో కపాలం పగిలి
ప్రాణాద్గమనంతో
పుణ్యలోకాలు ప్రాప్తిస్తాయని
తూర్పు శిరసు శయనిస్తే
తూర్పెరుపెక్కేతలికి
కాళ్ల మధ్య కపాలోదయం

- డా॥మానేపల్లి

కవిత్వమ్

జీవన క్రొవ్వొత్తి

ఆయుష్షు తరుగుచు
ఈడు పెరుగుచు
రగులుచున్నదీ
జీవన క్రొవ్వొత్తి

ఆరని మంటలు రవిలో
తీరని ఆలోచనలు కవిలో
లెక్కలేని మనుజులు భువిలో
వున్నారా దేవతలు ఆ దివిలో

ఈ సంసార బంధాలు ఎందుకు?
గుప్పెడు మనుసు ఆశలు తీర్చేందుకు
జానెడు కడుపు ఆకలి తీర్చేందుకు

చెల్లని రూపాయికి గీతలు ఎక్కువ
చేతగాని వాడికి మాటలు ఎక్కువ
సౌందర్యము లేని వానికి
అలంకరణ ఎక్కువ
ఏదైతేనేం ఏదో ఒకటి తక్కువ

- పైయ్యావుల సురేందర్ సూరి

కెరటాలు

కెరటాలు
నావను హింసిస్తున్నాయి
తీరం వరకేలే
ఆ అలజడి

తీరం తాకని కెరటం ఏది?
హృదయం నిండని ఆనందం ఏది?

తామరాకుపై ముత్యాలు
కలువ చిన్నబోయింది
నీటికి, ఇన్ని అందాలా?
నేను, ఊహించనే లేదు!

గడియారం వంక నేను
నావంక గడియారం
కాలం గంటల్లో
నేడు జీవితంలోకి, క్షణాలు రాల్చుకుంటూ

గాయపు నొప్పి కన్నా
మౌనపు గాయమే
తీవ్రమైన బాధ
అనుభవిస్తేనే కదా తెలిసేది!

అందంగా అవమానించాడు
మౌనంగా గెలుపొందాను
అతనికి నాకు మధ్య దూరం, సత్యవాక్కే
దూరం ఎన్నటికీ కాదు

ప్రవాహ అల్ల కల్లోలం
తనపై వాలిన నా నీడను
జయించలేక నది
ఓటమితో తిరోగతి

- మొహమ్మద్ ఖాన్



SPEAK ENGLISH FLUENTLY

6 లక్షలమందికి పైగా నేర్చుకున్న కోర్సు.

తెలుగు తెలిస్తే చాలు...
ఎవరయినా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు

K.V.R. B.Com.,B.L., (Director)

రోజుకు ఒక గంట చాలు...
సులభ సూత్రాలతో ఇంగ్లీష్ నేర్చుకోండి

అనేక సంవత్సరాల కృషితో, విద్యార్థుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని, ఈ సులభ సూత్రాలను తయారుచేశాం. ఇంగ్లీష్ నేర్చుకోవటం సులభంగా మార్చేశాం. మీకు తెలుగు తెలిస్తే చాలు... మీరు ఇంట్లో ఉంటూనే చాలా సులభంగా ఇంగ్లీష్ నేర్చుకోవచ్చు.

స్పోకెన్ ఇంగ్లీష్‌లో శిక్షణ నిర్వహిస్తున్న కె.వి.ఆర్.

ప్రక్కనవున్న కూపన్ పంపండి లేదా ఇంకా ఈజీ:

CHENNAI:
0-9789099589

హాలో: లేదా మీ అడ్రసుకు కోర్స్ మెటీరియల్ పంపమని **SMS** చేయండి

కోర్సు ఫీజు రూ.1,000/-లు. పై టెలిఫోన్ నెంబరుకు మీ పూర్తి పేరు, ఇంటి నెం, ఊరి పేరు, పిన్‌కోడ్‌లతో వివరంగా మీ అడ్రసును SMS ద్వారా పంపండి. ఒక వారంలో పోస్ట్‌మేన్ కోర్సు ప్యాకెట్ తీసుకొని వస్తాడు. అప్పుడు పోస్ట్‌మేన్‌కు రూ.1,000/-లు చెల్లించి కోర్సు పొందవచ్చును. మీకు ఏమైనా సందేహాలు ఉంటే పై నెంబరుకు ఫోన్‌చేసి తెలుగులోనే మాట్లాడవచ్చు.

ఈ కూపన్ పూర్తి చేసి వెంటనే పంపండి.

H.O.CHENNAI
KVR INSTITUTE™
AWARD WINNER
New No.26, Chari Street, T.Nagar, Chennai - 17.

నాకు కె.వి.ఆర్. ఇంగ్లీష్ కోర్స్ వి.పి.పి.లో పంపండి. పోస్ట్‌మేన్‌కు రూ.1000/-లు చెల్లించి పాకెట్ తీసుకుంటాను.

Name: ....

Address: ....

....Pin Code: ☐☐☐☐☐☐

ప్రత్యక్ష శిక్షణ కేంద్రాలు: ● **SURYAPET:** Vinayaka Degree College, Beside Canara Bank. **Cell:** 93913 68484, 92469 65030. ● **KHAMMAM:** Beside: Kaveri Restaurant, WyraRoad, **Cell:** 94409 11478. ● **CHIRALA:** D.No.13/11/10, Polimera Road, M.M.R.Complex, **Cell:** 98488 35625. ● **TANUKU:** D.No.27-8-11, Jeediguntavari Street, **Cell:** 9392210039. ● **PALAKOL:** Beside: Chaitanya Hospital, Near: Telephone Exchange. **Ph:** 228800, **Cell:** 9247463900. ● **CHITTOOR:** M.B.R.Complex, D.I.Road, **Ph:** 232502. **Cell:** 98852 81530, 9052180134. ● **ADONI:** D.No.21-121, 1st Road, S.K.D. Colony, Near: Montessori School, **Cell:** 93916 44633, 98855 12384. ● **KURNOOL:** D.No. 62/2, Fort, Near : Central Library, **Cell:** 99855 01587. ● **DHONE:** Opp: Raja Theatre, Kothapeta, **Cell:** 93904 95239, 99480 32431 ● **TADIPATRI:** Vaddi Variety Hall, Shop No.26, Upstairs, C.B.Road, **Cell:** 93473 53709, 92900 91456.

ప్రత్యక్షశిక్షణా కేంద్రం ప్రారంభించాలనుకొనే వారు 93466 54210 నెంబర్‌కి ఫోన్ చేసి సంప్రదించండి.



తోక గీక లేని పిట్ట తొంబై ఆమడలెగిరొచ్చింది.. ఎంచక్కా తియ్యని కబురు ఎదలో మోసుకు తెచ్చింది... అయితే తోక లేని ఆ పిట్టపై ఒక స్టాంపు ముద్ర మాత్రం వెయ్యక తప్పదు మరి. ఆ అధికార ముద్రే స్టాంపు. తపాలా బిళ్ల. ఈ బిళ్ల సరిగ్గా సరిపడేంతగా అతికిస్తేనే.. వాటిపై మళ్లీ తపాలా శాఖ రబ్బరు స్టాంపు ముద్ర పడితేనే పిట్ట గూటికి చేరుతుంది. పోస్టలు స్టాంపులు లేదా తపాలా బిళ్లల వెనక అంత కథ వుంటుంది.

కాలముద్రలు... తపాలా బిళ్లలు...

ఇప్పుడంటే ప్రభుత్వం కావాలని తపాలా శాఖను నీరు గార్చి.. కొరియర్లను ప్రైవేటు సంస్థలకు ప్రోత్సాహమిస్తున్నది గాని ఒకప్పుడు జనానికి ఏ కబురు తెలియాలన్నా కవర్లు, కార్డులే శరణ్యం. అందులో పోస్టలు కార్డు, ఇన్‌లాండ్ కవరు తీసేస్తే మరే విధమైన కవరు లేదా పార్శలు పంపాలన్నా బరువును బట్టి స్టాంపులతో ముద్ర పడాల్సిందే.

భారతదేశంలో ఎప్పటి నుంచో సమాచార పద్ధతులు చలామణిలో వున్నాయి. అధర్వ వేదంలోనే దాని ప్రస్తావన వుందంటారు. ఇక క్రీపూ మూడవ శతాబ్ది వాడైన కౌటిల్యుడు కూడా సమాచార సంబంధాల గురించి ప్రస్తావించాడు. ఢిల్లీ సుల్తానులు 12వ శతాబ్ది నుంచే అధికారిక సైనిక సమాచారం పంపించడం కోసం వార్తాహరుల వ్యవస్థను ఉపయోగించారని చరిత్ర చెబుతున్నది. బ్రిటిష్ వారి హయాంలోనే ఆధునిక తపాలా వ్యవస్థ నెలకొంది. ఈస్టిండియా కంపెనీ 1688లో మొదటి పోస్టాఫీసును బొంబాయిలో ప్రారంభించింది. 1766లో లార్డ్ క్లైవ్ దాన్ని మరింత విస్తరింపచేశాడు. 1837లోనే మొదటి పోస్టాఫీసు చట్టం చేశారు. ఇక మొదటి తపాలా బిళ్ల 1852లో బార్ట్లీ ఫ్రేరే అనే బ్రిటిష్ అధికార ప్రవేశపెట్టాడు. అప్పటికి భారత దేశంలో రెండు రకాల సంస్థానాలుండేవి. ఒక తరహా వాటిలో బ్రిటిష్ వారి స్టాంపులే అమలులో వుంటే తక్కిన వాటిలో స్వంత వ్యవస్థలుండేవి. తర్వాత నెమ్మదిగా అవి కూడా దేశ వ్యాపిత వ్యవస్థలో లీనమై తమ స్వంత తపాలా బిళ్లలను రెవెన్యూ అవసరాలకే పరిమితం చేసుకున్నాయి. 1902లో కింగ్ ఎడ్వర్డ్‌ను చిత్రించే స్టాంపుతో విక్టోరియా రాజ్యపు స్టాంపులనే ఇక్కడా పునఃముద్రించం మొదలైంది. అప్పటి నుంచి వచ్చిన అన్ని స్టాంపులు బ్రిటిష్ రాజరికాన్ని చిత్రించేవిగానే వుంటాయి. అందుకోసం 1926లో నాసిక్‌లో సెక్యూరిటీ ప్రెస్‌ను కూడా ఏర్పాటు చేశారు.

స్వాతంత్ర్యం తర్వాత..

తొలి భారతీయ స్టాంపు 1947 నవంబరు 21న విడుదలైంది. జైహింద్ అన్న నినాదంతో జాతీయపతాకాన్ని అందులో పొందుపర్చారు. దేశ స్వాతంత్ర్య ప్రథమ వార్షికోత్సవ సందర్భంగా 1948 ఆగష్టు 15న అప్పటికే అమరుడైన గాంధీజీ స్టాంపును విడుదల చేశారు. 1950 జనవరి 26న రాజ్యాంగ స్వీకారం సమయంలో ఒక ప్రత్యేక స్టాంపు విడుదలైంది. యాభయ్యవ దశకపు స్టాంపుల్లో చారిత్రిక ప్రాధాన్యత గల కోటలు, కట్టడాలు, బురుజులు, సాధు సంతులు కవులు కళాకారులు తదితరుల చిత్రాలను ప్రతిబింబించారు. స్టాంపులపై మొదట్లో ఇండియన్ పోస్టేజి అని వుంటే 1962 నుంచి భారత్ అని హిందీలోనూ ఇండియా అని ఇంగ్లీషులోనూ అక్షరాలను చిత్రించడం మొదలైంది.

ఇక తర్వాత వచ్చిన తపాలాబిళ్లల పరిశీలన ఎంతో ఆసక్తిగా వుంటుంది.



ప్రకృతి దృశ్యాలు, వన్యమృగాలు, చారిత్రిక సన్నివేశాలతో వాటిని రూప కల్పన చేశారు. అన్నిటికన్నా ముఖ్యంగా మహనీయుల చిత్రాలు మనలను ఆకట్టుకుంటాయి.

జాతిపితగా గౌరవించబడే గాంధీజీపై వివిధ సందర్భాలలో వెలువడిన స్టాంపులలో ఆయన జీవితపు వివిధ ఘట్టాలను మనం చూడొచ్చు. రామకృష్ణ పరమ హంస, వివేకానంద, ఈశ్వర చంద్ర విద్యాసాగర్, కందుకూరి వీరేశలింగం, లాలా లజపతి రాయ్, కస్తూరిబా, నెహ్రూ, భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు, టంగుటూరి ప్రకాశం పంతులు, పొట్టి శ్రీరాములు, దుర్గాబాయి దేశ్‌ముఖ్ తదితరులను మనం స్టాంపులపై చూడొచ్చు. అలాగే రాజేంద్రప్రసాద్, మౌలానా ఆజాద్, సర్దార్ పటేల్, ఇందిరాగాంధీ తదితర నాయకులపై కూడా స్టాంపులు వచ్చాయి.

విశ్వ విఖ్యాత శాస్త్రజ్ఞులు చార్లెస్ డార్విన్, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్‌లపై మనం తపాలా బిళ్లలు గుర్తు చేసుకుంటే సైన్స్ ప్రియులకు సంతోషం వేస్తుంది. ఏ కొత్త స్టాంపు వచ్చినా మొదట ఒక కవరుతో సహా విడుదల చేస్తారు. ఈ ఇద్దరిపై వచ్చిన కవర్లు ఇక్కడ చూడొచ్చు. అలాగే కమ్యూనిస్టు నాయకులైన ఎ.కె.గోపాలన్‌పై 1990లో స్టాంపు విడుదలైనప్పుడు ఆయన సత్యాగ్రహ ఉద్యమం నడుపుతున్న చిత్రాన్ని ముద్రించారు. ఇ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ స్టాంపు ఆయన సుపరిచిత చిత్రంతో విడుదలైంది. తెలుగు ప్రజా నాయకులలో బూర్గుల రామకృష్ణారావు, రంగా, తెన్నేటి విశ్వనాథం ప్రభృతులపై తపాలా శాఖ స్టాంపులు విడుదల చేసింది.

ప్రసిద్ధ నటీనటులు కళాకారులు చాలామందిపై స్టాంపులు విడుదలైనప్పటికీ ఎప్పటికప్పుడు వినియోగంలోకి వస్తాయి గాని తర్వాత గుర్తుండక పోవచ్చు. తెలుగు ప్రజల ప్రియతమ కథా ప్రజా నాయకుడు ఎన్టీఆర్‌పై అందమైన స్టాంపునే విడుదల చేశారు. ఆయనను సినిమా రంగానికి పరిచయం చేసిన ఎల్వీప్రసాద్, మల్లీశ్వరితో ఎన్టీఆర్‌కు కళా వైభవం సంతరింపచేసిన బి.ఎన్.రెడ్డిపైన (వీరిద్దరూ ఫాల్కే అవార్డు గ్రహీతలు), ఎన్టీఆర్ ఏ ఎన్నార్‌ల శకాన్ని గానామృత భరితం చేసిన ఘంటసాలపైన చక్కటి స్టాంపులు వచ్చాయి. నవ్య సినిమా ప్రయోక్త సత్య జిత్ రే పైన మాత్రమే గాక ఆయన చిత్రం పథేర్ పాంచాలి బొమ్మతో సహా స్టాంపు వుంది. రాజ్‌కపూర్, ఉస్తాద్ అంజాద్ అలీఖాన్, ఎస్‌డి బర్మన్, బళ్లారి రాఘవ, నర్గీస్, రచయిత ప్రేమ్‌చంద్, త్రిపురనేని రామస్వామి చౌదరి, ద్వారం వెంకటస్వామి నాయుడు, భారతీయ ప్రాచీన వారసత్వంపై మక్కువ చూపిన మాక్స్ ముల్లర్, బ్రిటిష్‌వారిపై పోరాడిన తొలి యోధుడు టిప్పు సుల్తాన్ వంటి వారిపై స్టాంపులు నయనానందం కలిగిస్తాయి.

ఇప్పుడు బిచ్చం రూపాయి వేస్తే మొహం వంక చూసే స్థితి వుంది. కాని ఒకప్పుడు పైస, రెండు పైసల స్టాంపులు వుండేవంటే ఆశ్చర్యం వేయొచ్చు. చైనాకు వెళ్లి సేవ చేస్తూ కన్నుమూసిన డా॥కోట్నీస్‌పై అర్థవంతమైన స్టాంపు వచ్చింది.

భారతీయార్ణవం నుంచి అంతర్జాతీయం వైపు దృష్టి సారిస్తే శ్రామిక వర్గ విముక్తి సిద్ధాంతకర్తలైన మార్క్స్, ఎంగెల్సు, లెనిన్, హోచిమన్‌లపై నాటి సోషలిస్టు దేశాలు వేసిన స్టాంపులు కమ్యూనిస్టు అభిమానులను సంతోషం కలిగిస్తాయి. మహా రచయిత మాగ్జిం గోర్కీపై మన ప్రభుత్వం స్టాంపు విడుదల చేయడం విశేషం.

ఈ స్టాంపులలో పంచతంత్రం కథల సన్నివేశాలతో కూడినవి వుండటం ఆసక్తికరం. అలాగే అందమైన వన్యమృగాలతో అనేక స్టాంపులు వచ్చాయి.

ఈ తపాలా బిళ్లల విహారంలో ప్రస్తుతానికి విరామం. కొరియర్ సర్వీసులు ఎంత పెరిగినా కాలం ముద్రలుగా ఇవి నిలిచే వుంటాయి. స్టాంపుల ప్రియులు వీటిని సేకరించి భద్రపరుస్తూనే వుంటారు.

- పీపీ





దూసుకెళ్తున్న ఈ-షాపింగ్

ఈపేజ్

ప్రస్తుతం మార్కెట్‌లోకి మొబైల్స్, పీసీలు, డిజిటల్ కెమేరాలు, టీవీలు వంటి ఎలక్ట్రానిక్ పరికరాలు కుప్పలుతెప్పలుగా వచ్చిపడుతున్నాయి. ఆయా సంస్థల మధ్య పోటీ, వినియోగదారుల ఆసక్తి వెరసి.. సరికొత్త ఫీచర్స్ వున్న పరికరాల పట్ల వినియోగదార్లు మొగ్గు చూపుతున్నారు. ఇదంతా బాగానే వుంది. ఎప్పటికప్పుడు కొత్తకొత్తవి కొనుగోలు చేస్తూవుంటే మరి పాతవాటి సంగతేంటి? బాగా పాతవైతే ఇంట్లోనే పడవేయడమో, మంచిగావుంటే సెకండ్స్ కొనే షాపుల్లో అమ్మడమో చేస్తుంటారు. ఇదే రకమైన వ్యాపారం ఇంటర్నెట్లోనూ జరుగుతోంది. ఎలక్ట్రానిక్ వస్తువులు, ఆటోమొబైల్స్ నుంచి అందమైన పెయింటింగ్స్, ఫొటోల వరకు కొత్త, పాత అనేది లేకుండా దేన్నైనా ఇంటర్నెట్‌లో అమ్మేయవచ్చు. అదే సమయంలో మనకు కావాల్సిన వాటిని వెతుక్కొని నచ్చినవాటిని కొనుక్కోనూవచ్చు. దీన్నే ఇ-షాపింగ్, ఆన్‌లైన్ షాపింగ్ పేర్లతో పిలుస్తున్నారు. సమయాన్ని డబ్బుతో కొలిచేవారికి ఇది బాగా ఉపయోగపడుతుంది. షాపింగ్ మాల్స్‌లో కాలయాపన చేసేకంటే ఇంట్లో కూర్చొని ఆన్‌లైన్ షాపింగ్ చేయడం మంచిదనే అభిప్రాయమూ వ్యక్తమవుతోంది. ప్రతి ఇంట్లో కంప్యూటర్ కామన్ వస్తువుగా మారడంతో ఆన్‌లైన్ షాపింగ్‌కు సహజంగానే డిమాండ్ పెరుగుతోంది. అందుకు అనువైన వెబ్ సర్వీసులు బోలెడు అందుబాటులో వున్నాయి. సంబంధిత సైట్లలో సభ్యులై వివరాలు నమోదు చేస్తే సరి. ఇక క్రయ విక్రయాలు జరపడమే తరువాయి...

ఇందులో మొత్తం 16 రాష్ట్రాల్లో సెకండ్స్ అమ్మకాలు జరిగే సదుపాయం ఉంది. మన రాష్ట్రాన్ని ఎంచుకుని చూస్తే వివిధ విభాగాల్లో ప్రకటనలు కనిపిస్తాయి. For Saleలో సెంకడ్స్ అమ్మకాల వివరాల్ని చూడొచ్చు. మీరేమైనా అమ్మదలుచుకుంటే 'మై ఎకౌంట్'తో సభ్యులవ్వాలి. New posting పై క్లిక్ చేసి, అమ్మాలనుకునే వస్తువు వివరాలను Post Title, Price, Specific Location, Description, Images విభాగాల్లో నమోదు చేయాలి. అంతేకాకుండా ఉద్యోగ అవకాశాలు, వివిధ అంశాలపై విశ్లేషణ ఫోరంలు (discussion forums), కమ్యూనిటీలు, అద్దె ఇళ్లు, అమ్మకానికి పెట్టిన ఇళ్ల ప్రకటనలు, ఇంకా అనేక వివరాలు అందుబాటులో ఉన్నాయి.

http://geo.craigslist.org/iso/in

ఈబేలో కూడా...

అందరికీ పరిచితమైన ఈబే కూడా ఇలాంటి లావాదేవీలకు అనువైనదే. సభ్యులు Start Selling ద్వారా అమ్మకాల్ని చేపట్టవచ్చు. పోస్టింగ్ విభాగంలో అమ్మాలనుకునే వస్తువును ఎంపిక చేసుకుని పేరు, కంపెనీ, పని తీరు, ధర, ఫొటో... లాంటి వివరాలను నమోదు చేయాలి. అలాగే ఏ విధమైన చెల్లింపు కోరుకుంటున్నారో కూడా ఎంపిక చేసుకోవచ్చు. అయితే ఇందుకు కొంత ఛార్జ్ తీసుకుంటారు. ఆన్‌లైన్ బ్యాకింగ్ ద్వారా లావాదేవీలు చేసుకోవచ్చు.

www.ebay.in

ఫేస్‌బుక్‌లో సైతం...

ఇదో థర్డ్ పార్టీ అప్లికేషన్. సోషల్ నెట్‌వర్క్‌లోని సభ్యులకు తెలియజేస్తూ అమ్మకానికి పెట్టడం అన్నమాట. ఇతరులు పోస్ట్ చేసిన వస్తువుల వివరాల్ని చూడొచ్చు. ఫేస్‌బుక్ సభ్యులైతే దీంట్లో ప్రకటనల్ని తయారు చేసి ఉంచవచ్చు. హోం పేజీలోని Post Listing to Marketplace ద్వారా వివరాల్ని నమోదు చేయాలి. కేవలం నెట్‌వర్క్‌లోని మిత్రులకే ఈ వివరాలు తెలియాలనుకుంటే Post to my Friends only సదుపాయం ఉంది. కొనాలనుకునే వారు మీ పోస్టింగ్‌లోని I'm interested క్లిక్ చేసి మిమ్మల్ని కాంటాక్ట్ చేస్తాడు.

http://facebook.com/marketplace

బైకులు.. కార్ల కోసం...

జీమెయిల్, యాహూ, ఫేస్‌బుక్, ట్విటర్... ఎకౌంట్‌లతో దీంట్లో సభ్యులైపోవచ్చు. బైక్, కారు వంటివి కొనాలనుకుంటే Automobiles జాబితా చూడవచ్చు. అమ్మాలనుకుంటే Sell Your car ద్వారా వివరాలు నమోదు చేయాలి. పోస్టింగ్ కింద కనిపించే Start new Discussion ద్వారా కొనుగోలుదారులు కాంటాక్ట్ అవుతారు.

www.infibeam.com

భారతీయుల కోసం...

దీన్ని ప్రత్యేకంగా భారతీయుల కోసం రూపొందించారు. సభ్యులై Post a free Classified Ad ద్వారా అమ్మాలనుకునే వస్తువు వివరాల్ని నమోదు చేయాలి. ఫొటోలతో పాటు యూట్యూబ్ వీడియోలను అప్‌లోడ్ చేయగలగడం దీంట్లోని ప్రత్యేకత. అంటే అమ్మాలనుకునే వస్తువు వివరాలను, పనితీరును వీడియో తీసి అప్‌లోడ్ చేయవచ్చన్నమాట. కొనుగోలుదారులు చేసిన కామెంట్లు మీ మెయిల్ ఐడీకి చేరుతాయి. దీంతో స్పందించడం సులభం. రియల్ ఎస్టేట్, మ్యాట్రిమోనియల్, ఉద్యోగాలు... ఇలా మరిన్ని సర్వీసులు ఉన్నాయి.

www.olx.in

ఈ-వేలం

వివిధ కంపెనీల ఉత్పత్తులను ఈ-వేలంలో కొనుగోలు చేసి, వాటిని సరైన ధరకు అమ్మడం కూడా లాభసాటి వ్యాపారమే. రూపాయి పెట్టుబడి లేకుండా - 'ఈ' తరహా వ్యాపారానికి ఇంటర్నెట్‌లో ఎన్నో మార్గాలు. ఇదే ఆదాయమార్గంగా మలచుకున్న వాళ్లూ 'ఈ' రంగంలో ఎక్కువే. సెడూ.కో.యుకె, ఆఫ్టర్నిక్.కామ్ (www.afternic.com), ఈబే.కామ్ లాంటి సైట్లను తరచూ చూస్తే విషయం అర్థమవుతుంది.

పెయింటింగ్స్, ఎలక్ట్రానిక్



వస్తువులు, పాత పుస్తకాలు, కార్లు, మోటార్ సైకిళ్ళు కూడా ఆన్‌లైన్‌లో అమ్ముకోవచ్చు. రిడీఫ్, ఐఆఫర్ (www.ioffer.com), అమెజాన్, ఈబే లాంటి సైట్లలో వేలానికి వుంచవచ్చు. పేపాల్ అనే ఆన్‌లైన్‌లో డబ్బు బదిలీ సర్వీసుల ద్వారా చెల్లింపులు జరుగుతాయి. బదిలీలు చెల్లింపుల విషయంలో అప్రమత్తంగా వుండాలి. అంతేకాకుండా వేలంలో మన వస్తువుకు తగ్గ రేటును సంపాదించుకోవడం మన తెలివితేటలపైనే ఆధారపడి వుంటుంది. కాకపోతే, ఈవిధమైన వ్యాపారానికి సరైన సైట్ ఎంచుకోకుంటే ఇబ్బందులు తప్పవు.

ఫొటోగ్రఫీ మీద ఆసక్తి కూడా - ఆన్‌లైన్‌లో ఆదాయమార్గమే. సృజనాత్మక చిత్రాలను ఆన్‌లైన్‌లో అమ్ముకోవడం ఇప్పుడొక ఫ్యాషన్ కూడా. ఫొటోలియా (us.fotolia.com), డ్రీమ్స్‌టైమ్ (www.dreamstime.com), షట్టర్‌స్టాక్ (www.shutterstock.com) లాంటి ఏజెన్సీలు - క్రియేటివ్ ఫొటోలను కొనుగోలు చేస్తున్నాయి.

మరికొన్ని వెబ్ సర్వీసులు

*www.indiamart.com * www.erodov.com * www.jjmehta.com * www.techen-clave.com * www.teambhp.com

ఇ-షాపింగ్‌లో మోసాలు

ఇంటర్నెట్‌లో వస్తువులను కొనే పద్ధతి వచ్చాక వినియోగదారులు ఎంత వేగంగా కొంటున్నారో అంతే వేగంతో మోసపోతున్నారు. సరైన జాగ్రత్తలు తీసుకోనందున బాగా చదువుకున్నవారు సైతం మోసాలకు గురౌతున్నారు. వస్తువులు కొనుగోలులో నేరుగా ఎదుర్కొనే మోసాలు ఒకరకమైతే ఇ-షాపింగ్‌లో జరిగే మోసాలు మరో రకం. ఇ-షాపింగ్‌లో వస్తువులను బుక్ చేసుకునో, ఆక్షన్ వేసో కొంటారు. బిడ్‌లో గెలిచిన తర్వాత వినియోగదారుల క్రెడిట్ కార్డు నుంచి వస్తువుల ఖరీదు తీసుకుని, వస్తువును రెండు, మూడు వారాల్లో డెలివరీ చేస్తారు. కాని కొన్నిసార్లు వాళ్ళు చెప్పిన టైంకి వస్తువు డెలివరీ కాదు. మనం మాత్రం ముందుగానే డబ్బు చెల్లించి వుండడం వల్ల టెన్షన్ తప్పదు. అంతేకాకుండా ఒక వస్తువు కొంటే మరో వస్తువు ఉచితం అనే ప్రకటనలు ఇంటర్నెట్‌లో కూడా చోటు చేసుకున్నాయి. ఆ ప్రకటనలను చూసి నచ్చిన వస్తువులను కొనుగోలు చేస్తే, ఆ తర్వాత మెయిల్‌లో మీరు కొన్న వస్తువు వస్తుంది. ఉచితం అని చెప్పిన వస్తువు మాత్రం ఉండదు. ఇటువంటివి జరిగినప్పుడు ఇ-షాప్ వాళ్ళు కాని, ఇంటర్నెట్ నిర్వాహకులు కాని బాధ్యత తీసుకోవడానికి ముందుకు రారు. ఇలాంటివి ఎక్కువగా ఎలక్ట్రానిక్ వస్తువుల షాపింగ్‌లోనే జరుగుతుంటాయి.



మరో విషయమేమంటే ఇ-షాపింగ్‌లో వస్తువును బొమ్మలో మాత్రమే చూస్తాం. కాని దగ్గరగా చూడం. దాంతో ఆ వస్తువులో ఏవైనా లోపాలున్నా తెలిసే అవకాశం ఉండదు. నాణ్యత విషయమూ తెలియదు. ఇలాంటి ఇ-షాపింగ్ మోసాలను అరికట్టడానికి యుకెలో వినియోగదారులకు ఆర్డర్‌ను వెనక్కి తీసుకోవడానికి ఏడు రోజుల సమయాన్ని ఇస్తారు. ఏ కారణం లేకుండా కూడా ఏడు రోజుల్లో ఆ వస్తువుని వెనక్కి ఇచ్చే సౌలభ్యం కూడా ఉందక్కడ. ఒకసారి ఇ-షాపింగ్‌లో వస్తువు ఆర్డర్ చేసిన తర్వాత వినియోగదారుడికి ఆర్డర్ క్యాన్సిల్ చేసే పద్ధతిని, గ్యారంటీ లేదా వారెంటీల వివరాలను డెలివరీ తేదీని, వస్తువులు వెనక్కి వస్తే పోస్టేజి ఎవరు ఇస్తారు అనేటువంటి వివరాలన్నీ తెలియజేస్తారు. ఇలాంటి జాగ్రత్తలే కాకుండా ఆర్డర్ చేసిన వస్తువుకు బదులుగా వేరొక వస్తువు డెలవరీ చేస్తే వస్తువుకు చెల్లించిన మొత్తాన్ని వెనక్కి ఇస్తారు. మన దగ్గర ఇలాంటి సౌకర్యాలేవీ లేవు. కాబట్టి వస్తువులను కొనేప్పుడు అన్ని జాగ్రత్తలను తప్పనిసరిగా మనమే తీసుకోవాల్సిన అవసరం, బాధ్యత ఉంది. లేకపోతే డేంజర్‌లో పడక తప్పదు.

క్రెడిట్‌కార్డు వినియోగిస్తున్నారా?

అయితే ఒక్క క్షణం..! ఏమాత్రం ఏమరుపాటుగా ఉన్నా... కార్డు వివరాలను తస్కరించే ముఠాల చేతికి మీ డేటా చేరుతుంది. ఆ వెంటనే సదరు ముఠా సభ్యులు క్రెడిట్‌కార్డును క్లోన్ చేసి, ఇష్టారాజ్యంగా వినియోగించుకుంటారు. ఇటీవలి కాలంలో ప్లాస్టిక్ కరెన్సీ పేరుతో ప్రతి ఒక్కరి జేబులోకి చేరిన వస్తువిది. క్రెడిట్‌కార్డు ఉంటే బ్యాంకు వెంట ఉన్నట్లేననడం ఎంత నిజమో... ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా దివాలా తీయడం కూడా అంతే నిజం. కార్డ్ వివరాల్ని చాకచక్యంగా తెలుసుకుని నకిలీలు తయారుచేసే ముఠాలు చాలా ఉన్నాయి.



అంతేకాకుండా ఆన్‌లైన్ షాపింగ్ సైట్లలో చొరబడే హ్యాకర్లు క్రెడిట్‌కార్డుల డేటాను తస్కరించి మోసాలకు పాల్పడుతుంటారు. ప్రస్తుతం టెక్నాలజీ పెరగడంతో మోసగాళ్లు ఒక అడుగు ముందుకేశారు. స్కిమ్మర్ అనే యంత్రాలతో ఏకంగా కార్డులను క్లోనింగ్ చేస్తున్నారు. వీరు వినియోగదారుడికి ఏమాత్రం అనుమానం రాకుండా రెప్పపాటు కాలంలో కార్డును స్వైప్ చేస్తారు. అంతే... కార్డు డేటా సొంతం మోసగాళ్ల చేతికి చిక్కినట్లే. కార్డులో వినియోగదారుడి పేరు, నంబరు, పిన్ నంబరు, కార్డ్ వెరిఫికేషన్ నంబరు కీలకమైనవి. స్కిమ్మర్ యంత్రం ద్వారా ఈ వివరాలతోపాటు, కార్డుదారుడు ఎన్నిసార్లు లావాదేవీలు జరపాడనే వివరాలూ మోసగాళ్ల చేతికి చిక్కుతాయి. ఆ తర్వాత పాలి వినైల్ కార్బన్ కార్డులతో క్లోనింగ్ క్రెడిట్‌కార్డులను రూపొందిస్తారు. ఇష్టారాజ్యంగా షాపింగ్ చేస్తారు. బిల్లుమాత్రం క్రెడిట్‌కార్డు వినియోగదారుడికి చేరుతుంది.

➧ క్రెడిట్‌కార్డు వెనక ఉండే మూడంకెల సీవీవీ నంబరును గుర్తుపెట్టుకోవాలి. కార్డుపైనుంచి దాన్ని చెరిపివేయాలి. ➧ కార్డు స్వైప్ చేస్తున్నప్పుడు ఓ కంట కనిపెట్టాలి. ➧ పెట్రోల్‌బంకులు, రెస్టారెంట్లలో వీలైనంత వరకు క్రెడిట్‌కార్డు వాడకపోవడం ఉత్తమం ➧ క్రెడిట్‌కార్డు లావాదేవీలు సంబంధిత బ్యాంకు ద్వారా సెల్‌ఫోన్‌కు ఎప్పటికప్పుడు ఎస్ఎంఎస్ అలెర్ట్ వచ్చే సేవలను వినియోగించుకోవాలి. ➧ క్రెడిట్‌కార్డుతో అంతగా అవసరం లేకుంటే... ఖాతాను తాత్కాలికంగా మూసివేయవచ్చు. అవసరాన్ని బట్టి యాక్టివేట్ చేసుకోవచ్చు. ➧ పిన్ నంబరును కార్డుపై రాయకూడదు ➧ సెక్యూర్డ్ సైట్లలోనే ఆన్‌లైన్ లావాదేవీలు జరపాలి ➧ క్రెడిట్‌కార్డు నంబరును అపరిచిత వ్యక్తులకు ఇవ్వకూడదు. ➧ ఎవరైనా ఫోన్ చేసి, బ్యాంకు నుంచి మాట్లాడుతున్నామని, వెరిఫికేషన్ నిమిత్తం క్రెడిట్‌కార్డు వివరాలు చెప్పాలని కోరితే... ఏమాత్రం సందేహించకుండా ఆ కాల్‌ను కట్ చేయాలి.

- కె.ఎక్స్.రాజు

ఏ కళాఖండమూ... తీరుబడిగా చెక్కేది కాదు

కె. విశ్వనాథ్ ఇంటర్వ్యూ

(గతవారం తరువాయి)

సినిమాకు దర్శకత్వం వహించడమనేది మీ దృష్టిలో ఎంత కష్టం? ఎంత ఇష్టం?

నటన వేరు, దర్శకత్వం వేరు. దర్శకుడిగా ఉన్నప్పుడు అనేక రకాల బాధ్యతలు నిర్వహించాల్సి వచ్చింది. చిత్ర నిర్మాణంలో రకరకాల పనులు రకరకాల వ్యక్తులకు అప్పగించవచ్చు. కానీ, దర్శకత్వమనేది మరొకరికి కేటాయించే పని కాదు. అందుకే, ఎవరో పిలిచినప్పుడు వెళ్ళి, కెమేరా ముందు నిల్చొని, వాళ్ళు చెప్పినట్లు నటించి వచ్చేయడం హాయి. అయితే, దర్శకత్వం ఎంత మోయలేని బరువుగా, శ్రమతో ఉంటుందో, అదే సమయంలో మనం అనుకున్నది అనుకున్నట్లు సెల్యులాయిడ్ పైకి ఎక్కించగలిగినప్పుడు అంత సేద తీరుస్తూ, ఉత్సాహంగా ఉంటుంది.

ఎంతో అనుభవమున్న నటీనటులు సైతం మీ చిత్రాల్లో కొత్తగా కనిపించడానికి కారణం?

పాత్రలో ఫలానా నటుడు లీనమైనదీ, లేనిదీ, అంకిత భావంతో ఆ పాత్రను పోషిస్తున్నదీ, లేనిదీ ఆ వ్యక్తి కళ్ళల్లో తెలిసిపోతుంది. నా సినిమాల్లో నటిస్తున్న వాళ్ళు ఎంత పేరున్నవాళ్ళు, అనుభవం ఉన్న వాళ్ళయినా సరే, నా చిత్రంలో కొత్తగా కనిపిస్తున్నారని అనిపించుకోవాలని నా కోరిక. ఇంకా చెప్పాలంటే దుగ్గ!

షూటింగ్‌కు ముందు రోజు కూడా మీరు మార్పులు, చేర్పులు చేస్తూనే ఉంటారట?

చూడండి. రచన, దర్శకత్వ బాధ్యతలన్నీ నెత్తి మీద వేసుకొన్నప్పుడు ఆ శ్రమ ఉంటుంది. తెల్లవారుజామున 4 గంటలకే లేచి, రాసుకోవాల్సి ఉంటుంది. ఓ సన్నివేశానికి సంబంధించి ముందుగా ఒక పద్ధతిలో ఆలోచించి, స్క్రిప్టు సిద్ధం చేస్తాం. తీరా మరునాడు తీయాల్సిన సీన్ గురించి ముందు రోజు రాత్రి ఆలోచిస్తే, 'ఇంతెందుకు రాశాం! ఇంత అవసరమా!' అనిపిస్తుంటుంది. అలా ఒక అనుమానం వచ్చినప్పుడు ఆ సన్నివేశాన్ని తిరగదోడాల్సి వస్తుంది. అసలైన సృజనశీలికి లోలోపల నిరంతరాయంగా ఓ సృజనాత్మక తృష్ణ తొలిచేస్తూ ఉంటుంది. షూటింగ్‌కు ముందు రోజు రాత్రి అప్పటికప్పుడు సన్నివేశంలో మార్పులు చేసిన సందర్భాలు అనేకం. అలా అప్పటికప్పుడు అనుకున్నవి వెండితెరపై బాగా పండిన సందర్భాలు ఉన్నాయి.

ఎప్పటికప్పుడు ఈ సృజనాత్మక ప్రక్రియ ఎంత క్లిష్టంగా అనిపిస్తుంది?

దర్శకత్వమనేది ఒక్క రోజులో అయిపోయే పని కాదు. శారీరకంగా, మానసికంగా ఎంతో శక్తిని వెచ్చించాల్సి ఉంటుంది. క్లిష్టమైన సన్నివేశాల చిత్రీకరణకు ప్రసవవేదన పడతాం. పూర్తయ్యాక 'హమ్మయ్య.. అయిపోయిందా!' అనిపిస్తుంది. మళ్ళీ ఇలాంటివి చేయాలంటే భయం వేస్తుంది. తీరా మరో సినిమా, మరో కథ కోసం కూర్చున్నప్పుడు యథాప్రకారం ఆలోచనల వెంట పరుగులు తీస్తాం.

అలా మానసికంగా ఎంతో మథనపడిన సందర్భాలు ఇటీవల కూడా ఉన్నాయా?

ఎందుకు లేవు! ఉన్నాయి. ఈ మధ్య 'స్వరాభిషేకం' చిత్రంలో కథానుసారం మ్యూజిక్ థెరపీకి సంబంధించిన రెండు అత్యంత ప్రధానమైన సన్నివేశాలు వస్తాయి. ఆ సినిమాలో ఓ చిన్న రైలు బోగీలోనే ప్రసవానికి సంబంధించి, దాదాపు 1700 అడుగుల నిడివి గల మొత్తం ఘట్టమంతా జరుగుతుంది. అలాగే, పతాక సన్నివేశంలో తమ్ముడికి మళ్ళీ గొంతును రప్పించే ప్రయత్నం, అక్కడ 8 నిమిషాల పాటు వచ్చే పాట చాలా క్లిష్టమైన ఘట్టం. దర్శకుడికి ఉండే దార్శనికతకు తగ్గట్లుగా ఆ రెండు సన్నివేశాలనూ ఎలా తెరకెక్కించగలనా అని రోజూ మథనపడేవాణ్ణి. రోజూ దేవుణ్ణి ప్రార్థించేవాణ్ణి. కన్నీళ్ళు పెట్టుకొనేవాణ్ణి.

మీ చిత్రాల్లో చాలా భాగం జనానికి ఇంతగా హత్తుకుపోవడానికి కారణం?

మొదటి నుంచీ నా పద్ధతి ఒకటే! కథలో కానీ, నటనలో కానీ, సంగీతపరంగా కానీ సర్వసాధారణమైన వాటికి భిన్నంగా ఏమైనా చెప్పగలమా అనేదే ఆలోచన. ఒకానొక సన్నివేశంలో, సందర్భంలో నూటికి 99 సినిమాల్లో అందరూ ప్రవర్తించేదాని కన్నా భిన్నంగా ఏదైనా చూపాలని పీకుతుండేది. ఆ ప్రయత్నమే జనం ఇన్నాళ్ళు గుర్తుంచుకోవడానికి కారణం కావచ్చు.

మీకు పేరు తెచ్చిన ఆ కళాఖండాల గురించి సింహావలోకనం చేసుకున్నప్పుడు...?

(మధ్యలోనే అందుకుంటూ...) నాకే ఆశ్చర్యం వేస్తుంటుంది. 'సాగర సంగమం', 'స్వర్ణకమలం' లాంటివి మనమేనా చేసింది అనిపిస్తుంటుంది. అవి ఎలా చేయగలిగామా అని అబ్బురపడుతుంటాను. (చిరునవ్వుతో...) ఇన్నేళ్ళుగా అవి అలా కళాఖండాలుగా నిలిచిపోవడానికి ఆ కళాసృజనలో సాగిన రసాయనిక చర్య ఏమిటన్నది నాకు ఇప్పటికీ ఆశ్చర్యమే!

జనంలో మీ పట్ల ఉన్న విశేష ఆదరాభిమానాలను చూసినప్పుడు మీకు కలిగే భావన?

ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని ఒక రీడరో, డీనో ఒక సందర్భంలో "నా జీవితంలో రెండే రెండు వింతలు చూశా. ఒకటి – సంపూర్ణ సూర్య గ్రహణం, రెండోది – 'శంకరాభరణం'" అన్నారు. ప్రజలకు మన పట్ల ఇంతటి ఆదరాభిమానాలు, ఆప్యాయత ఉన్నాయని తెలుసుకున్నప్పుడు ఒళ్ళు జలదరిస్తుంది. దర్శకత్వం వహించడం తగ్గించేసి, కేవలం నటిస్తున్నప్పటికీ, జనంలో ఆ స్పందన అలాగే ఉంది. ఇవాళ్టికీ జనం మమ్మల్ని గుర్తుపెట్టుకొని మాట్లాడే విధానం చూస్తుంటే, ఆనందం, భయం కలుగుతుంటాయి. సమాజంలోని ఎందరెందరో కోటీశ్వరులు, వ్యాపారవేత్తల స్థాయిలో డబ్బు, హోదా సంపాదించకపోవచ్చు కానీ, తీసిన సినిమాలేవో మంచివే తీశాడనే గుర్తింపు లభించింది. నాకు అది చాలు!

మీ జీవితానుభవాలను అక్షరరూపంలో పెట్టే ఆలోచన ఏదైనా ఉందా?

నన్ను చాలామంది అడుగుతున్నారు. కానీ, ఒక సినిమాలోని సన్నివేశాల లాగా రకరకాల మలుపులతో ఆకట్టుకోవడానికి నాది మూమెంటస్ లైఫ్ కాదు. అలాగే, ఆత్మకథ రాస్తున్నప్పుడు కొన్ని చేదు నిజాలు చెప్పాల్సి వస్తుంది. నేనే తాత్సారం చేస్తున్నాను. అయితే, ఈ మధ్య నాకు ఓ ఆలోచన వచ్చింది. నా చిత్రాల్లోని పాటలు, వాటి పుట్టుక, ఆ పాటల రచన వెనుక ఉన్న ప్రసవ వేదన లాంటివి రికార్డు చేద్దామనే తలంపు కలిగింది. నిర్మాత హరి గోపాలకృష్ణమూర్తి ఆ పని చేద్దామంటున్నారు. వీలైతే అది చేయాలని అనుకుంటున్నాను. చూద్దాం! భగవత్ సంకల్పం ఎలా ఉందో!

ప్రేక్షకులు, సినిమా రంగం భవిష్యత్తులో కె. విశ్వనాథ్‌ను ఎలా గుర్తుంచుకోవాలని అనుకుంటున్నారు?

వ్యక్తిగతంగా వారికి నేను చేసిందేమీ లేదు. వాళ్ళతో నా అనుబంధమల్లా – నా సినిమాలతోనే కదా! చిత్తశుద్ధి ఉన్న చిత్ర దర్శకుడిగా మాత్రం వారు నన్ను గుర్తు పెట్టుకుంటారని భావిస్తున్నాను. నన్ను అలా గుర్తుపెట్టుకోవాలనే నా కోరిక.

మీ తదుపరి కళాఖండం?

ఏ కళాఖండమూ మనం ముందుగా అనుకొని, తీరుబడిగా చెక్కేది కాదు. అనుకోకుండా అది అలా సంభవించాలి.

ఇంటర్వ్యూ: రెంటాల జూనియర్

చేపల స్పెషల్స్...

బొమ్మిడాయిలు...
మామిడికాయ

కావలసిన పదార్థాలు

బొమ్మిడాయిలు - కేజీ
మామిడికాయ ముక్కలు - 1 కప్పు
ఉల్లిపాయలు - 2
పచ్చిమిర్చి - 5 (మధ్యకు చీల్చుకోవాలి)
అల్లంవెల్లుల్లి పేస్టు - 1 టేబుల్ స్పూన్
కారం- 2 టేబుల్ స్పూన్లు
పసుపు - చిటికెడు
ఉప్పు - సరిపడా
నూనె - తగినంత
కొత్తిమీర తరుగు - 2 టేబుల్ స్పూన్లు
ధనియాలు, జీలకర్ర పొడి - 1 టేబుల్ స్పూన్

తయారుచేసే విధానం

బొమ్మిడాయిల్ని శుభ్రం చేసి చిన్నవైతే అలాగే వేసుకోవచ్చు. కొంచెం పెద్దవైతే ముక్కలు చేసుకోవాలి. ఉల్లిపాయల్ని సన్నగా తరగాలి. పొయ్యి వెలిగించి చేపలగిన్నె (మందంగా, వెడల్పుగా ఉండే గిన్నె) పెట్టుకోవాలి. దానిలో నూనె వేసి వేడెక్కాక ఉల్లి, పచ్చిమిర్చి వేసి కొద్దిగా వేగనివ్వాలి. అందులోనే అల్లంవెల్లుల్లి పేస్టు వేసి మరికొంత సేపు వేగనివ్వాలి. తర్వాత ఉప్పు, కారం, పసుపు, చేపముక్కలు వేసి బాగా కలపాలి. కొద్దిసేపయ్యాక మామిడికాయ ముక్కలు వేసి, కొద్దిగా నీళ్లు పోసి మూత పెట్టి సన్నని సెగమీద ఉడకనివ్వాలి. అవసరమైతే మరికొన్ని నీళ్లు చల్లుకోవచ్చు. ఈ కూరని గరిటెతో కలిపితే ముక్కలు చితికిపోతాయి. గిన్నెనే పట్టుకుని మధ్య మధ్యలో కదపాలి. చివరిలో ధనియాలు, జీలకర్రపొడి చల్లుకోవాలి. ఆ తర్వాత కొత్తిమీర తురుము కూడా చల్లుకుని దించేయాలి.

పండుగప్ప ఫ్రై

కావలసిన పదార్థాలు

పండుగప్ప చేపలు - కేజీ
ఉల్లిపాయలు - 2 పెద్దవి
పచ్చిమిర్చి - 5 (మధ్యకు చీల్చుకోవాలి)
అల్లంవెల్లుల్లి పేస్టు - 1 టేబుల్ స్పూన్
కారం - 2 టేబుల్ స్పూన్లు
పసుపు - చిటికెడు
ఉప్పు - సరిపడా
నూనె - తగినంత
కొత్తిమీర తురుము - 2 టేబుల్ స్పూన్లు

తయారుచేసే విధానం

పండుగప్ప చేపను శుభ్రం చేసుకుని ముక్కలు చేసుకోవాలి. వీటిలో అల్లంవెల్లుల్లి పేస్టు, ఉప్పు, పసుపు, కారం, కొద్దిగా నూనె వేసి బాగా కలుపుకోవాలి. దీన్ని ఓ గంట అలాగే ఉంచాలి. ఇలా మార్నేట్ చేసి పెట్టుకున్న చేపముక్కల్ని వేయించే ముందు ఒకసారి మళ్లీ కలుపుకోవాలి. పొయ్యి వెలిగించి చిన్న మూకుడు పెట్టి రెండు ముక్కలు వేగడానికి సరిపడా నూనె పోసుకుని వేడి చెయ్యాలి. రెండు ముక్కల చొప్పున వేపి పక్కన పెట్టుకోవాలి. అదే మూకుడులోనే ఉల్లిపాయలు వేగడానికి అవసరమైన నూనె మాత్రమే ఉంచి మిగిలింది తీసివేయాలి. అందులో ఉల్లి, పచ్చిమిర్చి ముక్కలు వేసి వేపాలి. ఉల్లిపాయ ముక్కలకు పట్టడానికి అందులో కొద్దిగా ఉప్పు, కారం, పసుపు వేయాలి. కొత్తిమీర తురుము, ధనియాలు, జీలకర్ర పొడి కూడా వేసుకొని ఆఖరులో వేపి పెట్టుకున్న ముక్కల్ని వేసి గరిటెతో ముక్క చితకకుండా తిప్పుకోవాలి. అంతే పండుగప్ప ఫ్రై రెడీ. చాలా రుచిగా ఉంటుంది.

రాగండి పులుసు

కావలసిన పదార్థాలు

రాగండి చేపలు - కేజీ
ఉల్లిపాయలు - 2 పెద్దవి
పచ్చిమిర్చి - 5 (మధ్యకు చీల్చుకోవాలి)
అల్లంవెల్లుల్లి పేస్టు - 1 టేబుల్ స్పూన్
కారం -2 టేబుల్ స్పూన్లు
పసుపు - చిటికెడు
ఉప్పు - తగినంత
నూనె - తగినంత
కొత్తిమీర తురుము - 2 టేబుల్ స్పూన్లు
చింతపండు గుజ్జు - 1 కప్పు

తయారుచేసే విధానం

రాగండి చేపల్ని శుభ్రం చేసుకుని ముక్కలు చేసుకోవాలి. పొయ్యి మీద చేపలగిన్నె పెట్టుకుని నూనె పోయాలి. నూనె వేడెక్కాక ఉల్లి, పచ్చిమిర్చి ముక్కలు వేసి వేగనివ్వాలి. తర్వాత పసుపు, ఉప్పు, కారం, అల్లంవెల్లుల్లి పేస్టు వేసి వేపాలి. అందులోనే చేప ముక్కల్ని వేసి ఉప్పు, కారం బాగా పట్టేలా కలపాలి. సన్న సెగమీద కాసేపు ఉడకనివ్వాలి. ఆ తర్వాత చింతపండు పులుసు పోసి చేప ముక్కలు చితకకుండా కలపాలి. మూతపెట్టి సన్న సెగమీద పులుసు చిక్కగా అయ్యేంతవరకు ఉడకనివ్వాలి. ఆఖరులో ధనియాలు, జీలకర్ర పొడి వేసి గిన్నె కదపాలి. ఆ తర్వాత కొత్తిమీర తురుము చల్లుకుని కొద్దిసేపు ఉంచి దించేయాలి. అంతే రాగండి చేపల పులుసు రెడీ.

మేవల ఇగురు

కావలసిన పదార్థాలు

మేవ చేపలు - కేజీ
ఉల్లిపాయలు - 2 పెద్దవి
పచ్చిమిర్చి - 5 (మధ్యకు చీల్చుకోవాలి)
అల్లంవెల్లుల్లి పేస్టు - 1 టేబుల్ స్పూన్
కారం -2 టేబుల్ స్పూన్లు
పసుపు - చిటికెడు
ఉప్పు - తగినంత
నూనె - తగినంత
కొత్తిమీర తురుము - 2 టేబుల్ స్పూన్లు

తయారుచేసే విధానం

మేవల్ని శుభ్రం చేసుకుని పెట్టుకోవాలి. పొయ్యి వెలిగించి, చేపల గిన్నెలో నూనె పోసి వేడిచెయ్యాలి. నూనె కాగాక ఉల్లి, పచ్చిమిర్చి ముక్కలు వేసి వేగనివ్వాలి. అవి వేగాక అల్లంవెల్లుల్లి పేస్టు వేసి కొద్దిసేపు వేగనివ్వాలి. తర్వాత ఉప్పు, పసుపు, కారం వేసి బాగా కలపాలి. అందులో ముందు శుభ్రం చేసి పెట్టుకున్న చేపలు వేసి బాగా కలపి మూతపెట్టాలి. దీన్ని సన్న సెగమీద ఉడకనివ్వాలి. చివరిలో ధనియాలు, జీలకర్ర పొడి, కొత్తిమీర తురుము చల్లుకుని ముక్క చితక్కుండా కలిపి కొద్దిసేపు ఉంచి దింపుకోవాలి. అంతే మేవల ఇగురు రెడీ. ఇది పులుసు కూడా పెట్టుకోవచ్చు. చాలా బాగుంటుంది.

గమనిక : చేపల్ని శుభ్రం చేశాక కొద్దిగా పుల్లటి పెరుగు, పసుపు, ఉప్పు వేసి కడుక్కుంటే నీచు వాసన రాదు. పెరుగు బదులు నిమ్మరసం/వెనిగర్ వేసుకున్నా ఫర్వాలేదు.

- ఓ. నవ్య

ఆ ఇల్లు

అచ్చంగా అంబర చుంబితం



ఇల్లంటే...నాలుగు గోడలు, పై కప్పు, ఒక తలుపు, వుంటే గింటే ఒక కిటికీ. ఆ ఒక్కగానొక్క గదే... బెడ్ రూమ్, డైనింగ్ రూమ్, కిచెన్, రీడింగ్ రూమ్, రెస్ట్ రూమ్...సర్వం. కుటుంబ సభ్యులందరూ అందులోనే సర్దుకుపోవాలి. నవ దంపతులు, వృద్ధులు, పిల్లలు, యుక్తవయస్కులు...అంతా అందులోనే. చాలా మందికి ఇల్లంటే ఇంతే. ఇదీ మన దేశ స్థితి. కానీ కొందరికి మాత్రం ఇది కాదు. ఎకరాలకు ఎకరాలు ఆవరణ, ఆకాశంలోకి చొచ్చుకెళ్లే అంతస్థులు. ప్రజల సొమ్మును తేరగా చేరవేసే ప్రభుత్వాలుంటే అలా కాకుండా మరెలా వుంటుంది. అలాంటి అతి కొద్దిమందిలో ఒకటి అంబానీ కుటుంబం. అత్యంత సంపన్నుడిగా చెప్పకోబడిన నిజాం నబాబు ఉస్మాన్ అలీపాష కూడా ఆయన ముందు బలాదూరే. ఆయన ఇల్లు 27 అంతస్థుల భవనం. దేనికీ కాలు బయట పెట్టే అవసరం వుండదు. సినిమా హాలు, జిమ్, బాల్ రూమ్, డాన్స్ స్టూడియో, కార్ పార్కింగ్, సెలూన్, బార్, స్పా, బాల్‌రూమ్, ఐస్‌క్రీమ్ రూమ్, డాన్స్ స్టూడియో, యోగా స్టూడియో, స్నో రూమ్, గార్డెన్, గుడి ... హెలిపాడ్ సౌకర్యం అన్నీ వున్నాయి. ఇంతచేసీ ఈ అంబర చుంబిత సౌధంలో వుండేది ఎంతమందయ్యా అంటే లింగులింగుమంటూ ఐదుగురు. వారెవరంటే...ముఖేష్ అంబానీ, నీతా అంబానీ వారి ముద్దుల పిల్లలు ముగ్గురు. అంతే! ముంబైలో కొలువు తీరిన అత్యంత విలాసవంతమైన ఇంటికి సంబంధించి ...

ఈ ఇంటి ఎత్తు 173.12 మీటర్లు. మామూలుగా అయితే ఇంత ఎత్తు ఇంట్లో 60 అంతస్తులు కడతారు. కానీ మన ముఖేష్ మాత్రం 27 అంతస్తులే కట్టుకున్నాడు. గ్రౌండ్ ఫ్లోర్‌లోనే గుడి వుంది. అదీ శ్రీకృష్ణుడిది. ఇక మొదటి ఆరు అంతస్తులను ముఖేష్‌కు ఎంతో ఇష్టమైన కార్ల పార్కింగ్‌కు కేటాయించారు. ఇందులో నాలుగు కోట్ల విలువచేసే కారుతోసహా మొత్తం 168 ఇంపోర్టెడ్ కార్లు పార్కు చేసుకోడానికి వీలుంది. ఇన్ని కార్లకు సర్వీసింగ్ చేయించడానికి వీలుగా ఏడవ అంతస్తును కార్ల సర్వీసింగ్ సెంటర్‌గా ఏర్పాటు చేశారు. ఎనిమిదవ అంతస్తు వినోదాన్ని పంచే థియేటర్‌కు నెలవు. దీన్ని 50 సీట్ల మినీ థియేటర్‌గా మలిచారు. మినీ థియేటర్ పైన తోట వుంది. ఇదేకాక దీనిపై మూడు అంతస్తుల బాల్కనీల్లోనూ తోట ఏర్పాటు చేశారు. తొమ్మిదవ అంతస్తు అత్యవసర ఆరోగ్య అవసరాలు తీర్చడానికి వీలుగా మలచబడింది. దానిపైన రెండంతస్తులు కూడా ఆరోగ్యానికి సంబంధించినవే.

ముఖేష్, నీతా కుటుంబం

జిమ్, ఈతకొలను వున్నాయి. ఆటలు కూడా ఆడుకోవచ్చు. అతిథుల కోసం రెండు ఫ్లోర్లు కేటాయించారు. వీటి ముందు భాగం అద్దాలతో అమర్చివుంటుంది. పూర్తిగా పైనాలుగు అంతస్తుల నుంచి అరేబియా మహాసముద్రపు అందాలను, చేతికి అందుతుందా అనిపించే ఆకాశపు చందాలను తనివితీరా ఆస్వాదించొచ్చు. ఇందులో ముఖేష్ నీతా కుటుంబ సభ్యులుంటారు. వీరు గాక మహ వుంటే ముఖేష్ తల్లి కోకిలాబెన్ వుంటారు. ఈ అంతస్తుల పైన ఎయిర్ స్పేస్ ఫ్లోర్ వుంది. పైన హెలిపాడ్ వుంటుంది.

ఇంక ఈ అంతస్తులన్నిట్లోను వాడిన అలంకరణ వస్తువులు చూస్తే మతిపోవాల్సిందే. ఏ రెండు అంతస్తుల డిజైన్లు ఒకలా వుండవు. మొత్తం ఇంటికి వాడిన కలపను కూడా విదేశాలనుంచి తెప్పించారు. ఇంటికి కావాల్సిన పింగాణీ సామానును నీతా అంబానీ స్వయంగా శ్రీలంక వెళ్లి ఎంపిక చేసుకున్నారంటేనే ఇంటి అలంకరణకు ఆమె ఎంత శ్రద్ధ పెట్టారో తెలుసుకోవచ్చు. మెరిసిపోయే మార్బుల్, స్టీలు, చెక్క, గాజును అదిరిపోయే రీతిలో ఉపయోగించారు. బాత్‌రూముల్లో వాడిన ట్యాప్‌లు, సింక్‌లు, బాత్‌టబ్‌లు, లైట్లు... వేటికవే వెరైటీగా, విభిన్నంగా, వినూత్నంగా ఆకట్టుకుంటాయి. అతిథులకోసం ఏర్పాటు చేసిన లాంజ్‌ల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. వీటిలో కూడా అత్యాధునికమైనవి, ప్రాచీనమైనవీ వున్నాయి. అంటే అందులో ఉపయోగించిన అలంకరణ సామగ్రిని బట్టి అలా వర్గీకరించుకోవచ్చన్నమాట. ఎండాకాలం సరదాగా మంచులో గడపాలనిపిస్తే స్నో రూమ్‌కెళ్లొచ్చు. ఐస్‌క్రీమ్ తినాలనిపిస్తే తినేయొచ్చు. బయటి కాలుష్యాన్ని ఇంటి లోపలికి రానివ్వకుండా అడ్డుకునే ఆకుపచ్చని మొక్కలు వుండనే వున్నాయి.

మొత్తం మీద ఈ ఇంటిని ఎప్పటికప్పుడు అందంగా, పరిశుభ్రంగా వుంచడానికి 600 మంది సిబ్బంది ఎల్లవేళలా సిద్ధంగా వుంటారు.

ఈ గృహప్రవేశానికి వివిధ రంగాలకు చెందిన 80 మంది అతిరథమహారథులు విచ్చేశారు. వారిలో శోభాడే, ప్రీతిజింటా, అమీర్‌ఖాన్, కుమార మంగళం బిర్లా వంటి వారున్నారు. ఈ ఆకాశహర్మ్యాన్ని చూసి మనసు పారేసుకున్న ఒకరు ఏకంగా '21వ శతాబ్దపు తాజ్‌మహల్'గా అభివర్ణించారు. మరొకరి కంటికి ఈ ఇల్లు పికాసో పెయింటింగ్‌లా కనిపించింది. ఇంకొకరు "ముఖేష్ మీలా...నాలా...థియేటర్‌కి వెళ్లి సినిమా చూడలేడు. అందుకే ఇంట్లోనే థియేటర్ కట్టేసుకున్నారు" అన్నారు.

నిజంగానే ఇంద్రభవనంలాంటి ముఖేష్ ఇంటి పైనుంచి చూస్తుంటే ముంబైలోని బీదలు, వారి ఇళ్లు కనిపిస్తాయి. చాలీచాలని కరెంటు, నీళ్లు, గదుల్లో జీవితాలు నెట్టుకొచ్చే అభాగ్యులెందరో చీమల్లా కనిపిస్తుంటారు. వారి మధ్యన అత్యంత విలాసవంతమైన ముఖేష్ ఇల్లు వెలిగిపోతుంటుంది. చుట్టూ గుడ్డి లైటు వెలుగులు. మధ్యలో దేదీప్యమానంగా వెలిగిపోయే విద్యుత్ బల్బులు. ఎంత తేడా! దటీజ్ ఇండియా!!

★







కళకు వైవిధ్యం, నూతనత్వం మేళవించిందే కళ. జీవితం నవరసభరితమైతే అందులో తెరపై రసావిష్కరణ ఏ ఒక్క రసానికో పరిమితం కాదు. అలాగే ఒక్కొక్కరు ఒక విధంగా జనాదరణకు పాత్రమవుతుంటారు. గాంభీర్యానికి కొందరు పేరొందితే చిలిపితనంతో కొందరు ఆకట్టుకుంటారు. విషాదాన్ని కొందరు అభినయిస్తే వినోదాన్ని కొందరు చిలకరిస్తారు. కొందరు ఎద లోయలు బరువెక్కిస్తే కొందరు తేలికపరుస్తారు. దిలీప్-రాజ్-దేవ్ త్రయం తాలూకూ లాలిత్యం, విషాద గంభీరాభినయాల బాలీవుడ్ బాలశిక్షను మార్చి చిలిపితనపు చిందులు వేయించిన వాడు షమ్మీ. ముకుళిత నాయకుల వదనాలను వికసితం చేసి వినోదాలు పంచినవాడు. మృదు శైలిని కాస్త మొరటు తేల్చిన వాడు షమ్మీ. కళాజగతిలో తన చిరునామా కోసం బాలీవుడ్‌లో హాలీవుడ్ తరహాను తీసుకొచ్చిన జంగ్లీ జాన్వర్... నాటీ హీరో... పారిస్ ప్రేమ గీతాలను భారతీయ ప్రేక్షకుల ముంగిట్లో ఆలపించిన వాడు షమ్మీ.

నాటీ హీరో షమ్మీ

- రెంటాల జూనియర్



"యాహూ!.." హిందీ సినిమాలతో ఏ మాత్రం పరిచయం ఉన్నవారికైనా సరే సుపరిచితమైన అరుపు ఇది. సరిగ్గా యాభయ్యేళ్ళ క్రితం 'జంగ్లీ' చిత్రం (1961)లో ఓ ప్రముఖ నటుడు వేసిన కేక ఇవాళ్టికీ భారతీయ సినీ ప్రేమికుల గుండెల్లో ప్రతిధ్వనిస్తూనే ఉంది. 1960లలో నవ భారత సినీ కథానాయకుడికి ప్రతిరూపంగా అవతరించి, లక్షలాది ప్రేక్షకులను మంత్రముగ్ధుల్ని చేసిన ఆయన - షమ్మీ కపూర్. హిందీ సినీ కథల్లోని సగటు నాయకుడి రూపురేఖా విలాసాలనూ, లక్షణాలనూ మార్చివేసి, ఓ సరికొత్త 'రెబల్' ఫార్ములాను సిద్ధం చేసిన హీరోగా షమ్మీ చరిత్రకెక్కారు. ఎందరో సినీ ప్రియులకు ఆత్మీయుడైన ఆయన తన 80వ ఏట ఆగస్టు 14వ తేదీ తెల్లవారుజామున 5.15 గంటలకు ముంబయ్‌లోని బ్రీచ్ క్యాండీ హాస్పిటల్‌లో మరణించడంతో ఓ అధ్యాయానికి తెర పడింది. ఆయన స్మృతికి అక్షర నివాళి...

బహుశా తన తరం తారలెవరికీ దక్కని అదృష్టం - షమ్మీ కపూర్‌ది. ఆ తరం తారలందరిలోకీ ఆయనది ప్రత్యేకమైన శైలి. పాత్రపోషణలో షమ్మీ చలాకీదనం, మాటలో, మనిషిలో, నడకలో, నాట్యంలో ఆయన చూపే విలక్షణమైన చురుకుదనం ప్రేక్షకులకు ఆయన పట్ల ఆరాధనను పెంచాయి. ఎంతో అధునాతనంగా, సమకాలీనంగా ఉండే ఆ శైలి కారణంగానే షమ్మీ అంటే ఆ తరం వారికే కాక, ఆ తరువాతి తరాల వారికి కూడా అభిమానం, ఆకర్షణ. ఆయన పోషించిన పాత్రల్లో అధిక భాగం యౌవనోత్సాహంతో నిండినవే! ప్రేమ, ప్రణయం చుట్టూ తిరిగినవే! అలా అదే రకం మూస పాత్రలకే ఆయన పరిమితమైపోయారన్న విమర్శ కూడా లేకపోలేదు. అయితేనేం, సాంప్రదాయిక నైతికత చుట్టూ భారతీయ సినిమా పరిభ్రమిస్తున్న 1960లలో దాని మీద తిరుగుబాటు చేసే విప్లవాత్మక ఆలోచనలకూ, ఆచరణకూ ఆయన పాత్రలు, కథలు ప్రతిరూపాలయ్యాయి. అదే ఆయనను చిరకాలం గుర్తుంచుకొనేలా చేసింది.

ఉరకలు వేసే ఉత్సాహం

మాంచి ఒడ్డూ పొడుగుండే షమ్మీ చురుగ్గా కదులుతూ, తన కోసం ప్రత్యేకంగా రూపొందించిన డ్యాన్స్ మూవ్‌మెంట్స్‌కు జీవం పోసేవారు. వెండితెరను వెలిగించేవారు. మంద్రగతిలో మలయ సమీరంలా సాగిపోయే హిందీ సినీ గీతాల్లో ఊపు రప్పించి, వేడి పుట్టించింది ఒక రకంగా షమ్మీ పాటలే! హిందీ సినిమాల్లో పాటల చిత్రీకరణ విధానంలో ఆయన, ఆయన పాటలు మౌలికమైన మార్పు తెచ్చాయి. పాశ్చాత్య సంగీతమంటే ఇష్టపడే షమ్మీకి పాశ్చాత్య



సంగీత వాద్యాలను పట్టుకొనే తీరు నుంచి పలికించే విధానం వరకు తెరపై సహజంగా చూపడంలో నేర్పు ఉండేది. 'దిల్ దేకే దేఖో' (1959), 'తీస్రీ మంజిల్' (1966) చిత్రాల్లో శాక్సాఫోన్, 'చైనా టౌన్' (1962)లో గిటార్, 'బ్రహ్మచారి' (1968)లో పియానో, ఎకార్డియాన్ – ఇలా పాశ్చాత్య వాద్యవాదనపై సహజంగా అభినయించిన తీరు అందరికీ గుర్తే!

కెమేరా ముందు బిగుసుకుపోకుండా తనను తాను మర్చిపోయి ఆయన చలాగ్గా నటించేవారు, పొంగిపొర్లే ఉత్సాహంతో నర్తించేవారు. హావభావ విన్యాసాల్లో ఓ ప్రత్యేకమైన తమాషా శైలి షమ్మీ కపూర్ సొంతం. ఓ సందర్భంలో ఆయనే స్వయంగా ఇలా చెప్పారు: "నాలో నిద్రాణంగా ఉన్న అపారమైన శక్తి, ఉత్సాహం బయటకు వచ్చేందుకు తపిస్తుండేవి. అదృష్టవశాత్తూ, నా చిత్ర దర్శకులు సైతం నేను చేయదలుచుకున్నది చేయనిచ్చారు." వీటన్నిటి వల్ల 1960లలో ఆయన ఓ తిరుగులేని తారగా అవతరించారు. పాటల్లోని సంగీతం కూడా ఆ ఉరకలు వేసే ఉత్సాహానికి ఇతోధికంగా తోడ్పడింది. వెరసి, పర్వత ప్రాంత విడిది కేంద్రాల్లో సాగే ప్రణయ గాథలు, పటిష్ఠమైన సంగీతమే వెన్నుదన్నుగా సాగే పీచు మిఠాయి లాంటి కథలు ఓ సరికొత్త వినోదాత్మక చిత్రాల ధోరణిగా వెలశాయి.

నలుపు తెలుపుల యుగం ముగింపుకొచ్చి, రంగుల్లోకి హిందీ సినిమా ప్రయాణిస్తున్న వేళ సినీ పరిశ్రమలో కాలుమోపిన షమ్మీ కపూర్ వెండితెరను మరింత వర్ణభరితం చేశారు. జేమ్స్ డీన్, ఎల్విస్ ప్రెస్లీ లాంటి ప్రముఖ తారలను అనుసరిస్తూ మీసం తీసేసి, ఉత్సాహంగా ఆయన చేసే డ్యాన్సులు ఆయనకు 'భారతదేశపు ఎల్విస్ ప్రెస్లీ'గా పేరు తెచ్చాయి. హాలీవుడ్ నటుడు ఎల్విస్ ప్రెస్లీ తరహాలోనే షమ్మీ కూడా ఒంటి మీద జెర్కిన్లు వేసుకొని, కనిపించేవారు. దిలీప్ కుమార్, దేవానంద్, రాజ్ కపూర్‌లు హిందీ చిత్రసీమలో తిరుగులేని త్రిమూర్తులుగా వెలుగొందుతున్న ఆ రోజుల్లో ఆ త్రయానికి దీటుగా షమ్మీ నిలిచారు. తనదైన శైలిని సృష్టించుకొని, దానికే కట్టుబడి, ప్రత్యేకమైన స్థానం సంపాదించుకున్నారు.

సంగీత, నృత్యాల సక్సెస్ ఫార్ములా

గమ్మత్తేమిటంటే – హుషారైన నృత్యాలకు పేరొందిన షమ్మీ ఎన్నడూ నృత్యం నేర్చుకోకపోవడం! పైగా, ఏ నృత్య దర్శకుడితోనూ కలసి ఎన్నడూ ఆయన పనిచేయలేదు. "అప్పటికప్పుడు నాకు ఎలా తోస్తే అలా నర్తిస్తుంటాను. నా తరువాతి స్టెప్ ఏమిటో నాకే తెలియదు. కొన్నిసార్లు రెండో టేక్ చేయాల్సి వస్తే, నా స్టెప్పులు మారిపోతాయి. ప్రతిసారీ ఒకే రకంగా చేయడం నా వల్ల కాదు" అని ఓ సందర్భంలో ఆయనే చెప్పారు. ఇవాళ హిందీ చిత్రసీమలో అద్భుతమైన డ్యాన్సర్‌గా పేరున్న హీరో హృతిక్ రోషన్ సైతం, షమ్మీయే అత్యుత్తమ డ్యాన్సర్ అంటారు. "ఎందుకంటే, డ్యాన్సులో కేవలం స్టెప్పులు వేయడాన్ని దాటి, షమ్మీ ముందుకు వెళ్ళారు. నా దృష్టిలో నృత్యం అంటే, శరీరం చేసే భావ ప్రకటన. షమ్మీ శరీరం సంగీతానికి తగ్గట్లు కదులుతూ, ఎన్నో అద్భుత క్షణాలను ఆవిష్కరించింది" అని హృతిక్ రోషన్ వ్యాఖ్యానించారు.

తెరపై షమ్మీ చూపే చిలిపితనానికీ, చలాకీ చేష్టలకూ మహమ్మద్ రఫీ గళం తోడై, అగ్నికి ఆజ్యం పోసింది. దాదాపు ఆయన హిట్ పాటలన్నీ రఫీ గళం నుంచి జాలువారినవే. రికార్డు కావడానికన్నా ముందు నుంచే పాటల విషయంలో షమ్మీ చాలా జాగ్రత్త తీసుకొనేవారు. ఆయనే స్వయంగా బాణీలను ఎంపిక చేసుకొనేవారట! పాటల రికార్డింగులకు హాజరై, తన వ్యక్తిత్వ సారం వారి గళాల్లో ఎలా ప్రతిఫలించాలో గాయకులకు సలహా ఇచ్చేవారట! షమ్మీ శారీరక భాషకు సరిగ్గా సరిపోయే గాత్ర శైలిని మహమ్మద్ రఫీ పెంపొందించుకున్నారు. 'యాన్ ఈవినింగ్ ఇన్ ప్యారిస్' చిత్రంలోని 'ఆస్మాన్ సే ఆయా ఫరిష్తా...' పాటను రఫీ పాడిన తీరు విని ఆశ్చర్యపోవడం షమ్మీ వంతు అయింది. "తెర మీద నేను ఎలా నటించాలనుకుంటున్నానో తెలియకుండానే, అచ్చంగా అలాగే పాడారు. ఎలా సాధ్యమైందని రఫీని అడిగాను. 'మీరు ఎలా నటిస్తారో మనసులో ఊహించుకొని, పాడేశాను' అని రఫీ బదులిచ్చారు" అని షమ్మీ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు. అందుకే, 1980లో రఫీ కన్నుమూసినప్పుడు షమ్మీ కంటికీ, మింటికీ ధారగా ఏడ్చేశారు.

రఫీ, ఓ.పి. నయ్యర్, శంకర్ – జైకిషన్‌ల కాంబినేషన్‌లో షమ్మీకి దక్కిన 'బార్ బార్ దేఖో...' (చిత్రం: 'చైనా టౌన్'), 'ఆజా ఆజా మై హూ ప్యార్ తేరా...' (చిత్రం: 'తీస్రీ మంజిల్'), 'ఆజ్ కల్ తేరే మేరే ప్యార్ కే చర్చే...' (చిత్రం: 'బ్రహ్మచారి') – లాంటి పాటలు ఎవరైనా ఎలా మర్చిపోగలరు! షమ్మీ కపూర్‌లోని ఉత్సాహానికి ప్రతీకగానా అన్నట్లు తెరపై ఆయన పోషించిన పాత్రలు, పాటలు సైతం నిరంతర చలనశీలమే. 'తుమ్‌సా నహీ దేఖా' చిత్రంలో టాంగా మీద వెళుతూ, 'ప్రొఫెసర్' (1962) చిత్రంలో నటి కల్పనతో కలసి రైలులో వెళుతూ పాటలు పాడే షమ్మీ కపూర్, 'యాన్ ఈవినింగ్ ఇన్ ప్యారిస్' (1967) నాయిక షర్మిలా టాగోర్‌ను ఆకట్టుకోవడం కోసం హెలికాప్టర్‌లో ఆయన చేసే విన్యాసాలు ఆ తరానికి ఉత్సాహవంతమైన జ్ఞాపకాలు.

అనుకరణ నుంచి అనితర సాధ్యానికి...

నిజానికి, షమ్మీ కపూర్ వెండితెర జీవితం వడ్డించిన విస్తరి ఏమీ కాదు. సినీ రంగానికి వచ్చిన కొత్తల్లో ఆయన చాలా ఇబ్బందులే పడ్డారు. వరుసగా అనేక వైఫల్యాలూ చవిచూశారు. ప్రసిద్ధ రంగస్థల – సినీ నటుడు పృథ్వీరాజ్ కపూర్ ముగ్గురు కుమారుల్లో ఆయన మధ్యముడు. అన్నయ్య రాజ్ కపూర్, తమ్ముడు శశికపూర్. పృథ్వీరాజ్ కపూర్, రామ్‌శరణీ రమా మెహ్రా దంపతులకు 1931 అక్టోబర్ 21న ఆయన జన్మించారు. 'షమ్మీ' అని అందరూ ముద్దుగా పిలిచే



స్నేహమేరా జీవితం!

షమ్మీ తన 76వ పుట్టినరోజున స్విట్జర్లాండ్‌కు వెళ్లారట! అక్కడ నుంచి ఆయన షర్మిలకు ఫోన్ చేశారట! "మేమిద్దరం కలసి నటించిన 'యాన్ ఈవినింగ్ ఇన్ ప్యారిస్' చిత్ర షూటింగ్ జరిగిన లొకేషన్ల వద్ద నిలబడి మరీ ఆయన ఫోన్ చేశారు. వయసు మీద పడ్డాక ఎవరికైనా ఇలాంటి తీపి జ్ఞాపకాలే అవసరం. ఇలాంటి సంఘటనలు నేనెప్పటికీ మర్చిపోలేను" అంటూ షర్మిలా టాగోర్ ఆత్మీయంగా షమ్మీని స్మరించుకున్నారు.

వ్యక్తిగతంగా అందరితో స్నేహంగా ఉండే షమ్మీ కపూర్‌కు హీరో దిలీప్ కుమార్ అత్యంత సన్నిహితుడు. ఏ పండుగ వచ్చినా సరే వారిద్దరూ కలుసుకొంటూ ఉండేవారు. ఉన్నత వంశీకులు మాట్లాడే స్వచ్ఛమైన పేష్వారీ పంజాబీలో కబుర్లాడుకొనేవారు. "మా దృష్టిలో షమ్మీ సహనటుడు కాదు, అచ్చంగా మా ఇంట్లో మనిషి" అని నటి, దిలీప్ కుమార్ భార్య సైరాబాను అన్నారు. షమ్మీ మరణవార్త దిలీప్ కుమార్‌కు చెప్పే ధైర్యం చేయలేక, ఆమె ఏకంగా టీవీయే ఆపుచేసేశారు. ఈ చేదు నిజాన్ని ఎన్నాళ్ళు వీలైతే, అన్నాళ్ళు దిలీప్ కుమార్‌కు తెలియనివ్వకుండా ఉంచాలని షమ్మీతో కలసి 'జంగ్లీ', 'జమీర్' చిత్రాల్లో నటించిన సైరాబాను ప్రయత్నిస్తున్నారు.

షమ్మీ మాత్రం జీవితపు చరమాధ్యాయంలో సైతం ధైర్యాన్నీ, తనదైన తాత్వికతనూ ప్రదర్శించేవారు. "జీవితంలో ఎన్నో చూశాను. ఎందరెందరో నా కళ్ళ ముందరే మరణించడం చూశాను" అంటూ తండ్రి పృథ్వీరాజ్ కపూర్, అన్నయ్య రాజ్ కపూర్, ఆప్త దర్శకుడు మన్మోహన్ దేశాయ్, మొదటి భార్య - నటి గీతా బాలి తదితరులను ఆయన గుర్తు చేసుకొనేవారు. అనారోగ్యంతో బాధపడుతున్న రోజుల్లో తనను చూడడానికి వచ్చిన పాత మిత్రులతో ఆయన ఎప్పుడూ ఓ మాట అనేవారట: "చక్రాల కుర్చీలో ఉన్నా, దాన్ని వదిలేసినా సరే జీవితమైతే ముందుకు సాగిపోవాల్సిందేగా!" అవును నిజమే! మృత్యుముఖంలోనూ అంత ధైర్యంగా, జీవితాన్ని చలాగ్గా తీసుకోవడం షమ్మీకే చెల్లింది.

ఆయన అసలు పేరు - షంషేర్ రాజ్ కపూర్. ముంబయ్‌లో పుట్టిన షమ్మీ బాల్యంలో ప్రధాన భాగం కలకత్తాలో గడిచింది. అప్పట్లో ఆయన తండ్రి కలకత్తాలోని న్యూ థియేటర్స్ స్టూడియోస్‌లో చురుకుగా పాలుపంచుకొనేవారు. ఆ తరువాత ముంబయ్‌కి వచ్చాక సెయింట్ జోసెఫ్స్ కాన్వెంట్‌లో, ఆ పైన డాన్ బాస్కో స్కూల్‌లో చదువుకున్నారు.

తండ్రి, అన్నయ్యల ఇమేజ్‌కు దూరంగా తనకు తానుగా సినీ రంగంలో ఎదగదలిచిన షమ్మీ, నెలకు రూ. 150 జీతంతో, 1948లో జూనియర్ ఆర్టిస్ట్‌గా కెరీర్ ప్రారంభించారు. తండ్రికి చెందిన 'పృథ్వీ థియేటర్స్'లో 1948 - '52 మధ్యకాలంలో పని చేశారు. షమ్మీ హీరోగా ఎదగడానికీ, నిలదొక్కుకోవడానికీ కాస్త సమయం పట్టింది. ఆయన తొలి చిత్రం 'జీవన్ జ్యోతి' 1953లో విడుదలైంది. వరుసగా చాలా ఫ్లాపులే వచ్చాయి. శశధర్ ముఖర్జీ నిర్మాతగా, నాసిర్ హుస్సేన్ దర్శకత్వంలోని 'తుమ్‌సా నహీ దేఖా' (1957)తో ఆ కథ మారింది. ఆశాపరేఖ్‌తో నటించిన 'దిల్ దేకే దేఖో' (1959)తో వినోదం పంచే స్టయిలిష్ ప్లేబాయ్ తరహా ఇమేజ్‌ను సొంతం చేసుకున్నారు. తొలినాళ్లలో తండ్రినీ, అన్నయ్య రాజ్‌కపూర్‌నూ అనుకరిస్తూ వచ్చిన షమ్మీ, మిత్రులైన నిర్మాత శశధర్ ముఖర్జీ లాంటి వారి సలహాతో, ప్రమేయపూర్వకంగా ఆ ఛాయల నుంచి బయటపడి, 'రెబల్' తార ఇమేజ్ సంపాదించుకున్నారు. సాంప్రదాయిక సినీ ప్రమాణాలతో చూస్తే, అందగాడు కాకపోయినా కొట్టొచ్చే మేని ఛాయతో, చురుగ్గా ఉండే పొడగరి షమ్మీ ఎంతో మందికి కలల రేడు అయ్యారు.

'జంగ్లీ' (1961) చిత్రం షమ్మీ కపూర్ కెరీర్‌ను మలుపు తిప్పి, నృత్యతార ఇమేజ్‌ను సుస్థిరం చేసింది. ఆయన తరువాతి చిత్రాలన్నీ అదే రకమైన మూసలో వచ్చాయి. 'యాహూ...' పాట కాలానికీ, తరాలకూ అతీతంగా పెద్ద హిట్టయింది. నిజం చెప్పాలంటే, దర్శకుడు నాసిర్ హుస్సేన్‌తో జట్టు కట్టడం షమ్మీ కపూర్‌కు స్టార్‌డమ్‌ను కట్టబెట్టడంలో కీలకపాత్ర పోషించింది. అంతకు ముందు వరకు సన్నటి మీసకట్టుతో, కాస్తంత గంభీరమైన పాత్రల్లో ఎక్కువగా కనిపించిన షమ్మీ రూపురేఖలనూ, పాత్రచిత్రణనూ నాసిర్ హుస్సేన్ మార్చేశారు. మీసమే లేకుండా, వినోదాత్మకంగా సాగే పాత్రచిత్రణతో, చక్కటి సంగీతం, అందమైన లొకేషన్లతో షమ్మీ కపూర్ కెరీర్‌ను తారాస్థాయికి తీసుకువెళ్ళారు. నాసిర్ హుస్సేన్ రూపకల్పనలో ఆశా పరేఖ్‌తో కలసి నటించిన మర్డర్ మిస్టరీ 'తీస్రీ మంజిల్' (1966)తో షమ్మీ కెరీర్ పతాకస్థాయికి చేరింది.

యువతే కాదు ఆనాటి పిల్లలూ మెచ్చిన స్టయిలిష్ స్టార్

1960ల ప్రథమార్ధంలో షమ్మీ నటించిన "దిల్ తేరా దీవానా', 'ప్యార్ కియా తో డర్‌నా క్యా', 'బ్లఫ్ మాస్టర్' తదితర చిత్రాలు ప్రేక్షకాదరణ పొందాయి. వినూత్నమైన ఆహార్యం, హావభావాలు, రాక్ అండ్ రోల్ నృత్యాలతో ఆయన యువతరానికి సన్నిహితులయ్యారు. ఆశా పరేఖ్, షర్మిలా టాగోర్, సైరా బాను, రాజశ్రీ లాంటి ఆ దశాబ్దపు తారలతో షమ్మీ చూపిన నటన ఇప్పటికీ ఎవరూ మర్చిపోలేదు. 'బ్రహ్మచారి' చిత్రంలో చూపిన నటనకు గాను ఆయన తన కెరీర్‌లోనే తొలిసారిగా (అదే ఆఖరుసారి కూడా) 1968లో 'ఫిల్మ్‌ఫేర్' నుంచి ఉత్తమ నటుడి అవార్డు పొందారు.

కేదార్ శర్మ 'రంగీన్ రాతే' (1956), కె.ఎ. అబ్బాస్ 'చార్ దిల్ చార్ రాహే' (1959) తదితర చిత్రాల్లో షమ్మీ అభినయ కౌశలం ప్రదర్శించారు. కానీ, వాటికన్నా మిన్నగా జనం అపారంగా ఆదరించి, గుర్తుపెట్టుకొన్నవి 1960 – '69ల మధ్య వచ్చిగా భారీ బాక్సాఫీస్ హిట్లయిన మాస్ చిత్రాలు 'జంగ్లీ', 'తీస్రీ మంజిల్', 'ప్రిన్స్', 'రాజ్‌కుమార్', 'జాన్వర్', 'యాన్ ఈవినింగ్ ఇన్ ప్యారిస్', 'కశ్మీర్ కీ కలీ' లాంటివే! 1970లలో ఆయన క్రమంగా నాయక పాత్రలకు దూరమయ్యారు. పెరిగిన స్థూల కాయంతో 'జమీర్' (1975) లాంటి చిత్రాలతో మధ్యవయసు గుణచిత్ర పాత్రలకు మారారు.

అయితే, సినిమా సెట్స్‌లో షమ్మీ కపూర్ అనూహ్యంగా ప్రవర్తిస్తుంటారనీ, ఆయన

పృథ్వీరాజ్ కపూర్‌తో...

భావోద్వేగాలు క్షణక్షణం మారిపోతుంటాయనీ విమర్శలు లేకపోలేదు. అప్పటి నాయికలు, నటులు ఏదో ఒక సందర్భంలో ఆయనతో చిన్నా చితకా చేదు అనుభవాలు ఎదురైనవారే! అయినప్పటికీ, ఆ అభిప్రాయ భేదాలతో సంబంధం లేకుండా దర్శక, నిర్మాతలతో సహా అందరూ షమ్మీని అభిమానించేవారు. సెట్స్‌లో షూటింగ్‌లో ఉండగా తనను కలుసుకోవడానికి ఎవరు వచ్చినా సరే, వాళ్ళందరినీ కలిసి సంతోషపెట్టడం షమ్మీ శైలి. ఆ రకంగా తెర మీదే కాక, తెర వెనుక కూడా ఆయన అందరినీ వినోదింపజేసేవారు.



దర్శకుడు మన్మోహన్ దేశాయ్ పేరు చెప్పగానే, అందరూ అమితాబ్ బచ్చన్, దేశాయ్‌ల కలయికలో వచ్చిన చిత్రాల గురించి చెబుతూ ఉంటారు. కానీ, మన్మోహన్ దేశాయ్ మాత్రం తాను చనిపోయే వరకు ఒకటే మాట చెబుతుండేవారట: "షమ్మీ కపూర్‌ను దర్శకత్వం వహించడంతోనే తొలిసారిగా నాకు సూపర్‌స్టార్లతో సాంగత్యం ఏర్పడింది. నా దృష్టిలో భారతదేశపు తొలి సూపర్ స్టార్ షమ్మీయే! ఇంకా చెప్పాలంటే హిందీ చిత్రసీమలో ఇప్పటికీ అత్యంత స్టయిలిష్ నటుడు ఆయనే!"

కాలం తెచ్చిన మార్పు

అందాన్ని ఆస్వాదించే షమ్మీ కపూర్ తరువాతి రోజుల్లో బాగా లావైనా, తన స్టయిల్‌ను మాత్రం కోల్పోలేదు. తళతళలాడే తెల్ల పైజమా, పైన రంగు రంగుల కుర్తా ధరించి, నుదుట పెద్ద బొట్టు, మెడలో రుద్రాక్షలు, బూడిద రంగు - నీలి రంగు కలసిన కళ్ళు, గడ్డంతో వృద్ధాప్యంలోనూ ఆయన అందంగానే కనిపించేవారు. యౌవనం ఉరకలు వేస్తున్న సమయంలో ఆయన దగ్గర ఓ వంద సూట్లు, 120 చొక్కాలు, 50 స్వెట్టర్లు ఉండేవని హిందీ చరిత్రకారులు చెబుతారు. ఒకప్పుడు పరదాల వెనుక సరదాలు, సంతోషాలు, విందులు, వినోదాలు, చిందులతో దూకుడుగా వ్యవహరించిన షమ్మీ తరువాతి కాలంలో దైవభక్తి, పాపభీతితో నెమ్మదించారు. ప్రముఖ నటి గీతా బాలిని 1955లో ఆయన మొదట పెళ్ళాడారు. 1967 జనవరిలో ఆమె మరణించాక, మరో నటి ముంతాజ్‌తో సన్నిహితంగా మెలిగారు. చివరకు చిన్ననాటి స్నేహితురాలైన నీలాదేవిని రెండో పెళ్ళి చేసుకున్నారు.

మొదటి పెళ్ళి కాక ముందు చేతి నిండా సంపాదిస్తున్న తాను ప్రలోభాలకు లోనై, జీవితంలో కొన్ని తప్పులు చేసినట్లు ఆయన నిజాయతీగా ఒప్పుకొనేవారు. రంగస్థల - సినీ సుప్రసిద్ధుడైన పృథ్వీరాజ్ కపూర్ కుమారుడు, ప్రముఖ తార అయిన రాజ్ కపూర్ తమ్ముడు, సూపర్‌స్టార్ గీతా బాలి భర్త - ఇలాంటి మర్రిచెట్టు నీడలను దాటుకొని, షమ్మీ తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకోవడం విశేషమే. ఒకప్పుడు విచ్చలవిడిగా తిరిగే తనను ఓ బాధ్యతాయుతమైన కుటుంబీకుడిగా, పెద్ద తారగా మార్చడంలో భార్య గీతా బాలి, తండ్రి పృథ్వీరాజ్ కపూర్‌ల పాత్ర ఎంతో ఉందని ఆయన తరచూ చెబుతుండేవారు. "మా పెద్దబ్బాయి ఆదిత్య పుట్టాక, నేను ఎంతో మారిపోయాను" అని ఆయన ఓ సందర్భంలో తెలిపారు. గీతా బాలి చనిపోయాక, మద్యం, మగువ మత్తులో తన బాధల్ని దిగమింగాలని విఫలయత్నం చేస్తున్న షమ్మీని, నీలాదేవి మళ్ళీ మామూలు మనిషిని చేశారు.

1970లలో దర్శకుడి అవతారమెత్తి, 'మనోరంజన్' (1974), 'బందల్‌బాజ్' (1976) లాంటి కొన్ని చిత్రాలను రూపొందించారు. కానీ, షమ్మీ ఆ ప్రయత్నాల్లో విజయవంతం కాలేకపోయారు. తరువాతి రోజుల్లో స్థూలకాయుడైన షమ్మీ గడ్డం పెంచి, కొన్ని టీవీ ధారావాహికల్లోనూ కనిపించారు. 'షమ్మీ కపూర్ ప్రెజెంట్స్ మనోరంజన్' పేరిట ఓ వీడియో ఎంటర్‌టైన్‌మెంట్ మ్యాగజైన్‌ను సైతం తయారుచేశారు.

జీవిత వేదాంతం - జీవన సాంకేతికత

సినిమాల్లో లాగానే, నిజ జీవితంలోనూ షమ్మీ కపూర్ సరదా మనిషి. ఎప్పుడూ నవ్వుతూ, తుళ్ళుతూ, తన చుట్టూ ఉండేవాళ్ళను కూడా అలాగే ఉంచడానికి ప్రయత్నించే తత్త్వం ఆయనది. "ఆయన ఎప్పుడూ చాలా సరదాగా, చలాకీగా ఉండేవారు. తాను చనిపోయినాసరే మేము ఆనందంగా, నవ్వుతూ, పాటలు పాడుతూ ఉండాలని మాకు పదే పదే చెబుతుండేవారు" అని షమ్మీ కపూర్ మరణవార్తను వెల్లడిస్తూ, ఆయన ఏకైక కుమారుడు ఆదిత్యా రాజ్‌కపూర్ పేర్కొనడం గమనార్హం.

కొంతకాలంగా షమ్మీ ఆరోగ్యం బాగా దెబ్బతింది. మూత్రపిండాల వ్యాధి తీవ్రమైంది. కొన్నేళ్ళుగా వారానికి మూడు సార్లు ముంబయ్‌లోని బ్రీచ్ క్యాండీ హాస్పిటల్‌కు వెళ్ళి, డయాలసిస్ చేయించుకోవాల్సి వచ్చింది. ఇలా ఎన్నో కష్టనష్టాలు వచ్చినా, అనారోగ్యం బాధిస్తున్నా షమ్మీ కపూర్ మానసికంగా దృఢంగా, ఉల్లాసంగానే ఉండేవారు. సరికొత్త సాంకేతిక విషయాల గురించి, టెన్నిస్ గురించి ఆయనకు అపారమైన పరిజ్ఞానం ఉండేదట! పైపెచ్చు, తన సహచరుల మీద ఆయన ఎంతో అక్కర చూపించేవారు. ఈ లక్షణాలన్నీ ఆయనను అందరికీ సన్నిహితం చేశాయి. "ఈవినింగ్ ఇన్ ప్యారిస్" పేరిట ముంబయ్‌లో ఫ్యాషన్ ప్రదర్శన జరిగితే, అనారోగ్యం పాలై, చక్రాల కుర్చీకే పరిమితమైన రోజుల్లో కూడా షమ్మీ కపూర్ దానికి హాజరయ్యారు.

"సర్వసాధారణంగా, ఆ వయసులో, ఆ రకమైన ఆరోగ్య పరిస్థితుల్లో వృద్ధ నటీనటులు చాలామంది మీడియా కంట పడకుండా ఉండేందుకు ప్రయత్నిస్తారు. కానీ, షమ్మీ అలా ఎన్నడూ చేయలేదు. అందుకే, మీడియాలో సైతం ఆయనకు అంత ప్రాచుర్యం" అని 'కశ్మీర్ కీ కలీ' చిత్రంలో షమ్మీ సరసన నటిస్తూ, తెరంగేట్రం చేసిన షర్మిలా టాగోర్ అభిప్రాయపడ్డారు.

షమ్మీ కపూర్‌లోని మరో విశేషం ఏమిటంటే - సినిమాలకు దూరం జరిగిన తరువాత ఆ వయసులో ఆయన కంప్యూటర్‌కు బాగా దగ్గరయ్యారు. ఇంటర్నెట్ అంటే ఎవరికీ పెద్దగా తెలియని రోజులు, వి.ఎస్.ఎన్.ఎల్. ద్వారా ఇంకా మన దేశానికే నెట్ రాని రోజుల నుంచే ఆయన ఇంటర్నెట్ వాడేవారు. ఒకప్పుడు తన చేతుల్లో నిరంతరాయంగా వెలిగే సిగరెట్ స్థానంలోకి కంప్యూటర్ మౌస్ వచ్చి చేరిందని ఆయనే చెప్పేవారు. ప్రభావశీలమైన సమాచార ప్రసార సాధనంగా నెట్‌ను షమ్మీ సమర్థంగా ఉపయోగించుకున్నారు. అంతేకాదు, సంక్షిప్త వ్యాఖ్యలతో బ్లాగింగ్ చేయడానికి వీలు కల్పించే సైట్ 'ట్విట్టర్'లో కూడా ఆయన క్రియాశీలంగా ఉండేవారు. 'భారత ఇంటర్నెట్ వినియోగదారుల క్లబ్'కు చైర్మన్‌గా కూడా వ్యవహరించారు. తండ్రి పృథ్వీరాజ్ కపూర్ ప్రభావం అమితంగా ఉన్న ఆయన ఆమిర్ ఖాన్, సల్మాన్ ఖాన్ లాంటి నవ తరం వారందరికీ స్ఫూర్తిదాతగా వెలిగారు. దర్శకుడు కరణ్ జోహార్ లాంటి వారు మిగతా చిత్రాల కన్నా ఎక్కువగా షమ్మీ కపూర్ సినిమాలే తనకు ఎంతో స్ఫూర్తి నిచ్చాయంటారు. రాజ్‌కపూర్ మనుమడైన రణ్‌బీర్ కపూర్‌తో కలిసి నటించిన 'రాక్ స్టార్' షమ్మీ ఆఖరి చిత్రం. అది ఈ నవంబర్‌లో విడుదల కానుంది.

ప్రేమికుడిగా, యాక్షన్ హీరోగా, హాస్యనటుడిగా వెండితెరపై విభిన్నమైన పురుషత్వానికి తన పాత్రల ద్వారా దోవ చూపిన ఆయన, నిజజీవితంలోని తాత్త్వికత ద్వారా మరెందరికో మార్గదర్శకులయ్యారు. అందుకే, ఆయన చూపిన ఉరకలు వేసే ఉత్సాహం, ఆకర్షణ అప్పటికీ, ఇప్పటికే కాదు, ఎప్పటికీ అవిస్మరణీయం. బుల్లితెరపై పాత చిత్రాలు, పాటల ప్రసారం ఉన్నంత కాలం షమ్మీ కపూర్ చిరస్మరణీయంగా నిలుస్తారు! తన ఆటపాటలు, చిలిపి చేష్టలతో రాబోయే తరాల వారి మనసులను కూడా గెలుస్తారు!! ★

కథ

నిజమే కల!

- తెలకపల్లి రవి

మెట్లు దిగేసరికి రోజూ లాగే కొంచెం ఆలస్యమైంది. అప్పటికే కారు వచ్చి ఎదురు చూస్తున్నది. ఉదయాన్నే ట్రాఫిక్ వుండదు గనక ఎలాగో సరిపోతుంది. కాని అదే పది గంటల తర్వాత అయితే అనుకున్న సమయానికి చేరే ప్రసక్తి వుండదు. ఆపైన కారు డ్రైవర్ దయ. స్వంత కారులైతే డ్రైవర్లు మారరు గాని ఎవరో పంపించేవైతే రోజుకో డ్రైవరు షిఫ్టులను బట్టి అడ్జస్టమెంట్లను బట్టి మారిపోతుంటాడు. కొంతమంది బాగా ముందు వచ్చి హడావుడి చేస్తారు. ఇంకొందరు అర నిముషం

ముందు దాకా రాకుండా ఆదుర్దా పెడతారు. ఇంకొంత మంది బాగా ముందే వచ్చి హాయిగా నిద్ర పోతారు. మనం వెళ్లి లేపాకే మెలకువ తెచ్చుకుని బయలు దేరతారు.

చాలామంది డ్రైవర్లు నిమిత్తమాత్రులుగా బతకడం నేర్చుకుంటారు. ఎక్కడికి ఎవరి దగ్గరకు వెళ్తున్నామో, ఎవరిని తెస్తున్నామో, ఎవరిని తీసుకెళ్తున్నామో పెద్దగా పట్టించుకోరు. వాళ్లకు చిరునామాలు, చిత్తరువులు తప్ప నామధేయాలతో పెద్దగా పని వుండదు. కారులో కూచున్న తర్వాత కూడా వేగంగానో నెమ్మదిగానో నడుపుకొని పోవడం తప్ప పెద్దగా జోక్యం చేసుకోరు. కొంతమంది అవీ ఇవీ ప్రశ్నలేస్తారు, ఇంకొందరు తమకు తెలిసింది చెప్పడానికి కుతూహలం చూపిస్తారు. ఇంకొందరైతే గతంలో తమ గొప్పలేమిటో చెప్పుకోవడానికి ఉత్సాహపడుతుంటారు. నాకు తారసిల్లే డ్రైవర్లలో చాలా మందికి సంబంధించిన కథలు నా దగ్గరున్నాయి. వారందరూ గుర్తుండరు గాని వారి కథలు గుర్తుంటాయి.

ఈ రోజు వచ్చిన డ్రైవర్ కుర్రాడు నాకు ఇష్టమైన వాడు. హుషారుగా బాధ్యతగా వుంటాడు. ఎప్పుడూ సమయానికి ముందే వచ్చేస్తాడు. కాస్తకూడా తొణకడు బెణకడు. చుట్టూ తిరిగివెళ్లడం, మధ్యలో ఆగడం వంటివి అవసరమైనా సర్దుబాటు చేసేస్తాడు. అన్నిటి కన్నా నచ్చేది ఏమంటే మధ్య మధ్యలో తెలివిగా మాట్లాడతాడు. చురుగ్గా ప్రశ్నలు వేస్తాడు..

ఈ రోజు కూడా అతను వున్నట్టుండి ఒక ప్రశ్న వేశాడు.

'సార్ కలలు నిజమౌతాయా?' అని అడిగాడు.

ఏం అలా అడుగుతున్నావు? అన్నాను. అప్పుడు నేను పత్రికలు చదువుకుంటున్నాను. ఉదయాన్నే చాలా పత్రికలు తిరగేయడం నా వృత్తి గతమైన అవసరం కూడా. కనక పెద్దగా మాట్లాడాలని లేదు.

"కాదు సార్ నాకెప్పుడూ డౌటొస్తుంటుంది. కలలు నిజమవుతాయా అని. మీరైతే చెప్తారని అడుగుతున్నాను' అన్నాడు.

ఇక మాటల్లో పడక తప్పదని అర్థమై పత్రిక పక్కన పడేశాను. మనం ఏదో చెప్తామని ఎవరైనా అడిగితే చెప్పకుండా వుండటం మన వల్ల కాని పని. అందులోనూ కాస్త ప్రశంస కూడా జోడించిన తర్వాత..

★★★

'ఏం కలలు వస్తుంటాయి నీకు? అందులో ఏవేమి నిజమైనాయి?' అచ్చమైన జర్నలిస్టులా ప్రశ్నించాను. దానికి ఎవరూ సూటిగా జవాబు చెప్పలేరని తెలుసు. అయినా ఏదో ఒకటి చెబితే అర్థం చేసుకోవచ్చు గదా అని.

ఎందుకంటే అందరికీ ఇంచుమించుగా కొన్ని రకాల కలలే వస్తాయి. కొన్ని ప్రతికూల భావనలు మరికొన్ని పరవశ భావనలు, అంతే. వాటి గురించి బోలెడు విశ్లేషణలు. శాస్త్రీయ కోణం నుంచి మనస్తత్వ వేత్తల కోణం వరకూ ఎన్నెన్నో. హుషారుగా వున్న వాళ్లకు గాల్లో తేలిపోతున్నట్టు విమానం వచ్చి ఎక్కించుకుపోతున్నట్టు ఘనతలు వరించినట్టు కలలు రావచ్చు. పై ఆఫీసరు మెచ్చుకున్నట్టు, భయపడుతూ వెళితే మంచి జరిగినట్టు ఎన్ని రకాల ఆనందపు స్వప్నాలో! ఇంకో రకంగా పరీక్షకు ఆలస్యంగా వెళ్లినట్టు, చదువుకున్నవి రానట్టు, అగాథంలోకి జారిపోతున్నట్టు, పాము పట్టేసినట్టు, మంటల్లో చిక్కుకున్నట్టు కలలు వస్తుంటాయి. అన్నీ బాగా చేసినా ఆఫీసరు తిట్టినట్టు, ఆఖరు నిముషంలో అంతా తలకిందులై కుంగిపోయినట్టు కలలు దాడి చేస్తుంటాయి. బతికున్న వాళ్లు కలల్లో చనిపోతుంటారు. చనిపోయిన వారు కలల్లో బతికొచ్చి పలకరిస్తుంటారు. భక్తశిఖామణులు కలల్లో దేవుళ్లు కనిపించారంటారు. చెప్పాలంటే కలల గురించిన కథలకు అంతే లేదు. కలలో ఏ వస్తువు దేనికి సంకేతమో చెప్పే సిద్ధాంతాలు చాలా వున్నాయి. కనక తన కల ఏమిటో విన్నాక దాన్ని బట్టి చెప్పాల్సిందే.

ఇంతలో ఎవరో స్కూటరువాలా కారును రాసుకుంటూ వెళ్లాడు. బండిమీద ఇద్దరున్నారు. డ్రైవర్ ఉర్దూలో ఏదో అన్నాడు. వాళ్లు దిగివచ్చి తగాదా వేసుకున్నారు. తప్పు వాళ్లదే. నేను చూస్తూనే వున్నాను. అందుకే కేకలు వేసి సర్ది పంపించేశాను.

★★★

వాళ్లు వెళ్లిపోయాక అడిగాను

'ఇంతకూ నీ కల గురించి చెప్పలేదే?'

ఈ రోజు తెల్లవారుజామున వచ్చింది సార్ ఆ కల. ఏమంటే – నేను ఇలాగే ముందు సీటులో పడుకున్నాను. పక్కనే గుడి, మసీదు వున్నాయి. మసీదులో ప్రార్థనలు చేస్తున్నారు. గుడి దగ్గర మేళాలు మోగిస్తున్నారు. కొంచెం సేపయ్యాక గొడవ మొదలైంది. నాకు చాలా విసుగనిపించింది. సరిగ్గా అలాంటప్పుడే కనిపించింది– ఇక్కడే వెనక సీట్లో...'

"ఏం కనిపించింది?"

"ఏమిటో సార్, మనిషిలా లేదు. తెల్లగా వుంది. ఇలా వుంది అని క్లియర్‌గా చెప్పలేకపోతున్నాను.ఏదోలాగా వుంది..."

"దయ్యంలాగానా?..." సందేహంగా అడిగాను

"కాదు సార్, దేవత లాగా" అన్నాడు

"ఆహా...."

"ఔను సార్. దేవతలాగా వుంది. వీళ్లు ఇద్దరూ ఎందుకు ఇలా ఘర్షణ పడుతున్నారు. ఒకరి తర్వాత ఒకరు ప్రార్థన పూర్తి చేసుకోవచ్చు గదా.. ఒకరికొకరు ఎందుకు ఇబ్బంది కలిగించుకోవాలి? అని ఆమె అంది. నాకూ నిజమే అనిపించింది. ఆ

మాట చెబుదామని చూసే సరికి ఆమె లేదు' అతను చెప్పడం పూర్తి చేశాడు.

***

"ఇదంతా చూస్తే నీకు ఏమనిపిస్తుంది?" అని ప్రశ్నించాను.

"అదే సార్, అర్థం కావడం లేదు"

"నీవెప్పుడూ ఈ విషయం ఆలోచిస్తుంటావా?"

"ఔను సార్, ఎవరి ప్రార్థన వాళ్ళు చేసుకోవచ్చు గదా, ఒకరికి ఒకరు ఎందుకు ఇబ్బంది కలిగించాలి అనుకుంటాను. కలలో దేవత కూడా అదే చెప్పింది సార్.

"ఆహా .... దేవత నీకు స్పష్టంగా కనిపించిందా? ఎలా వుందో చెప్పగలవా? మొహం గాని, ఆకారం తీరు తెన్నులు గాని..."

"చెప్పలేను సార్, ఒక్క క్షణంలోనే కనిపించకుండా పోయింది. అదే నాకు అర్థం కావడం లేదు"

అతనిలో నమ్మకం, అపనమ్మకం కూడా సమానంగా అగుపిస్తున్నాయి నాకు.

ఇప్పుడిక వివరంగా చర్చించక తప్పదని తేలిపోయింది.

***

"చూడు, మనం రోజూ కలలు కంటుంటాం. అందులో కొన్ని నిజమయ్యాయని ఆశ్చర్యపోతుంటాం. కాని వాస్తవం ఏమిటంటే కల నిజం కావడం కాదు, నిజాలే కలలవుతాయి!"

నా తర్కం అర్థం అయీ కానట్టు అతను మొహం పెట్టాడు.

"కలలు అన్నవి మెదడులోని ఆలోచనల నుంచే వస్తాయి. ఎందుకంటే మన మెదడు ఎప్పుడూ పూర్తిగా విశ్రాంతి తీసుకోదు. మనం చేసిన పనులు, చూసిన విషయాలు మనలో ఆలోచనలు కలిగిస్తాయి. నిద్రలో మనం ఏమీ చెయ్యం గనక అంతకు ముందే మెదడులో పాతుకుపోయిన ఆలోచనలు ఈ సమయంలో బయటకు వస్తాయి"

"అంటే?"

"మనం నిద్ర పోవడానికి ముందు తలుపులు వేసి పడుకున్నామనుకో. బయట నుంచిఎవరూ రారు. కాని మనం నిద్ర పోయాక అప్పటి వరకూ దాక్కున్న ఎలుకలు, బొద్దింకలు వంటివి పైకి వచ్చేస్తాయి. కుక్కలు ప్రత్యేకంగా కాపలా వుండి తోచినట్టు శబ్దాలు చేస్తుంటాయి. మెదడు పరిస్థితి కూడా అంతే. అప్పటి వరకూ దాంట్లో లోపలెక్కడో నిద్రపోతున్న భావాలు మనం నిద్ర పోయినప్పుడు మేల్కొంటాయి.ఒక సినిమా స్క్రిప్టు రాసినట్టుగా ఆలోచనలకు అనుగుణమైన అల్లిక చేస్తాయి. ఇదంతా నిద్రలో జరుగుతుంది గనక కల అంటున్నాము. దాన్ని మెలకువ వచ్చాక రాసుకుంటే రచనకు వుండే లక్షణాలన్నీ వుంటాయి. కల నిజమవుతుందా లేదా అని చూసుకోవడం కాదు.కలను బట్టి మన మానసిక స్తితిని అంచనా వేసుకోవచ్చు.

నా వివరణ అతనికి నచ్చినట్టే కనిపిస్తుంది. ఆ ఉత్సాహంతో ఇంకా చెప్పుకుపోయాను.



ఇప్పుడు ఈ కారు వుంది. ఇది ఏ దారుల్లో వెళ్తుందో ఆ దారుల గురించి నీకు తెలుస్తుంది.వెళ్లని దారులు ఎప్పటికీ తెలియవు. మెదడు కూడా అంతే. తన ఆలోచనల పరిధిలోనే కలలు కంటుంది...."

నేను కారు భాషలో చెప్పడం సులభంగా అర్థం కావడం కోసం. అయితే అతనికి అది పెద్ద నచ్చినట్టు లేదు.

"కారు గురించి నాకెప్పుడూ కలలు రావు సార్..." అన్నాడు చప్పున.

ఎందుకంటే నీకు కారు ఎలా నడపాలో బాగా తెలుసు గనక పెద్ద సమస్య అనిపించదు. అదే కారు డ్రైవింగ్ నేర్చుకున్నట్టు కలలు కనేవారుండొచ్చు..

"ఆహా..."

"కారు గురించి కలలు రావంటున్నావు కదా, మీ చైర్మన్ తెల్లవారు ఝామునే వచ్చి పికప్ చేసుకోమని చెప్పాడనుకో. కారులో పెట్రోలు లేదు, పోయించుకోవాలనుకుంటూ పడుకున్నావు.ఆ రాత్రి నీకొచ్చే కలలో మీ చైర్మన్ దగ్గరకు ఆలస్యంగా వెళ్లినట్టు, వస్తూ వుంటే మధ్యలో పెట్రోలు లేక కారు ఆగిపోయినట్టు కల రావచ్చు.ఎందుకంటే నీవు అదే ధ్యాసలో పడుకుని వుంటావు గనక..."

"మరి నా కలలో వచ్చిన దేవత సార్?"

"నీకు ఈ మతపరమైన గొడవలు చికాకు కలిగిస్తున్నాయి. ఆపగల శక్తి నీకు లేదు.కాని ఆగాలి. ఆ కోరికే నీకు ఒక దేవత రూపంలో అస్పష్టంగా కనిపించింది. నీవు వర్ణించడం కూడా సాధ్యం కాదు. ఎందుకంటే అక్కడ రూపమే లేదు గనక. కేవలం ఒక భావం. అది కూడా చిత్రకారుడి పెయింటింగ్ లాంటిదే"

అతను పూర్తిగా ఏకీభవించకపోయినా ఒప్పుకున్నట్టే వున్నాడు.

"అంతేనంటారా సార్?"

"అంతే. నీవు అందరూ శాంతిగా వుండాలని కోరుకోవడం మంచి విషయమే. అయితే దానికోసం కలలు కనడం కూడా మంచిదే గాని మెలకువ వచ్చాక కూడా ఏదైనా చేయాలి"

"ఏం చేయాలంటారు?"

"ఒక్కటే విషయం. సామరస్యం ఎందుకు లేదంటే సదవగాహన లేదు గనక. ఒకరి గురించి ఒకరికి ఎన్నో పొరబాటు భావాలు, భయాలు. నీవు ఒక మత విశ్వాసం గల వాడివైతే దానికి సంబంధించిన అంశాన్ని సానుకూలంగా సానుభూతిగా అర్థం చేసుకోగలుగుతావు. అలాగే అవతలి వాళ్లు కూడా. ఎవరికి వారు అవతలి వారు తమను అర్థం చేసుకోవాలని కోరుకుంటూ వుండిపోకుండా ముందు తాము అవతలి వారిని అర్థం చేసుకోవడానికి ప్రయత్నించాలి. కనీసం అపార్థం లేకుండా చూడాలి. అపార్థాలు లేకపోతే అనర్థాలు కూడా వుండవు... అప్పుడు కల నిజమవుతుంది. నీ లోని భావం వాస్తవమవుతుంది.. ఇదంతా చెబుతుంటే బోరనిపిస్తుందా?"

"అదేం లేదు సార్, మీరు చెప్పింది కరెక్టే అనిపిస్తుంది. ఏ కలలైనా ఇంతేనా సార్?"

'ఆ... ఏవైనా అంతే. కలలు నిజమవడం కాదు, నిజాలే కలలవుతాయి. మనమే తిరగేసి చూస్తాం" అన్నాను నవ్వుతూ.

తనలోనూ ఏదో సంతృప్తి కనిపించింది. దిగాల్సిన చోటూ వచ్చింది. ★

కథలకు ఆహ్వానం

మన చుట్టూ అనేక సంఘటనలు జరుగుతుంటాయి. వీటిలో ఎన్నో సంఘటనలు మనసును మెలిపెడుతుంటాయి. అవి సామాజికమైనవి కావచ్చు. ఆర్థికమైనవి కావచ్చు. మరేదైనా కావచ్చు. వాటిని ప్రతిబింబించే... బాధితులను చైతన్యపరిచే... సామాజిక స్పృహ కలిగించే... కథలను మాకు పంపండి. ప్రచురిస్తాం. పారితోషికం వుంటుంది. అయితే తెల్లకాగితం మీద ఒకవైపు మాత్రమే రాయాలి. రాతలో ఏడు కాగితాలకు మించకూడదని మనవి.

మా చిరునామా:

కథ శీర్షిక, ఆదివారం అనుబంధం, ప్రజాశక్తి, మోటూరు హనుమంతరావు భవన్, 21/1, ఆజమాబాద్ ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాదు.

వికాసం

గర్భం ధరించిన దగ్గర నుంచి శరీరంలో అనేక మార్పులు వస్తాయి. ఆకృతి కూడా మారుతుంది. బిడ్డకు జన్మనివ్వడానికి వీలుగా శరీరం తయారౌతుంది. ఆ క్రమంలో చర్మం పొడిబారడం, వెంట్రుకలు రాలిపోవడం, చారలు - మచ్చలు రావడం...వంటి మార్పులను సాధారణంగా మనం గుర్తిస్తుంటాం. ఈ సమయంలో అందాన్ని కాపాడుకోవడం ఎలా? ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనేది ఈవారం వికాసంలో.

ఆ సమయంలో అందం...

- సి.వి. సర్వేశ్వరశర్మ
ఫోన్ నెం: 9866843982
sarma.chavali@gmail.com

నెలలు నిండుతుంటే గర్భిణీలకు ఎదురయ్యే తొలి సమస్య వారి చర్మ సౌందర్యం. చర్మం పొడిగా లేదా జిడ్డుగా తయారవుతుంది. చర్మ సౌందర్యం మూడు అంశాలపై ఆధారపడి ఉంటుంది. అవేంటంటే...ఆరోగ్యకరమైన పౌష్టికాహారం, జీన్స్, క్రమం తప్పకుండా శరీరాన్ని శుభ్రపరచుకోవడం. గర్భం ధరించడం వల్ల శరీరంలో హార్మోన్ల ఉత్పత్తిలో తేడా వస్తుంది. ఫలితంగా చర్మ నిర్మాణ స్వభావంలో తాత్కాలికంగా చిన్న చిన్న మార్పులొస్తాయి. చర్మం పొడిబారి నిద్రలేమితో బాధపడుతుంటే కనీసం రోజుకి ఎనిమిది గ్లాసుల నీరు తాగడం శ్రేయస్కరం. గ్లాసు అంటే దాదాపు రెండువందల మిల్లీ లీటర్లు. చర్మకణాలు ఉబ్బడం, శరీరం ఎక్కువగా ద్రవపదార్థాలను ఆశించడం వల్ల చర్మం పొడారిపోతుంది. ఈ సమయంలో సాధ్యమైనంత వరకు సబ్బుల వాడకం తగ్గించడం మంచిది. ముఖ్యంగా ముఖం రుద్దుకునేందుకు సబ్బు వాడకూడదు. శరీరంపై తేమతో కూడిన పరిమళ ద్రవ్యాలు చల్లుకోవాలి. సువాసనలతో కూడిన లవణాలు కలిపిన నీటితో స్నానం చేస్తే శరీరానికి ఎంతో హాయిగా ఉంటుంది. నెలలు నిండుతున్న రోజుల్లో ఇటువంటి నీటిని ఎక్కువగా వాడకూడదు.

చర్మంపై మచ్చలు

కాబోయే తల్లులు చాలామందికి బుగ్గలమీద, ముక్కుకు ఇరువైపులా, మెడమీద, మోచేతి పైభాగంలో చర్మంపై నల్లని మచ్చలు ఏర్పడుతుంటాయి. ఇవి ఎంతో అందవిహీనంగా ఉంటాయి. ఇలాంటి మచ్చలు ఏర్పడడానికి కారణం చర్మంలో తయారయ్యే రంగుల్లో మార్పు రావడమే. ఈ మచ్చలు ప్రసవానంతరం మాయం అయిపోవచ్చు. లేదా బిడ్డకు స్తన్యం ఇవ్వడం ఆపేసిన తర్వాత అదృశ్యమవుతాయి. అవి పోయేంతవరకు అందాన్ని దెబ్బతీయకుండా ఉండేందుకు అవి కనపడకుండా మేకప్ వేసుకోవాలి. లేదా దుస్తులు ధరించాలి. ఇటువంటి మచ్చలు రాకుండా జాగ్రత్తపడాలంటే ఎండలోకి వెళ్లకుండా పనులు చేసుకోవాలి. బయటికి వెళ్లాల్సివస్తే ఎండ శరీరాన్ని తాకకుండా ఉండే ఏర్పాట్లు చేసుకోవాలి. జిడ్డు చర్మం గలవారికి ఇటువంటి సమస్యలు ఎక్కువగా ఎదురవుతుంటాయి.

పొట్టమీద చారలు

సౌందర్య పిపాశులైన స్త్రీలకు శరీరాకృతిలో తేడా వచ్చినా, చర్మంమీద చారలు ఏర్పడినా చాలా ఆందోళనగా ఉంటుంది. ఈ చారలు పొట్ట, తొడభాగం, వక్షోజాలు ఇంకా ఇతర భాగాలమీద ఏర్పడవచ్చు. ఒకసారి ఈ చారలు ఏర్పడితే వాటిని తొలగించుకోవడం చాలా కష్టం. అందుచేత ఇవి ఏర్పడకుండా ఉండే పద్ధతులు పాటించడం ఉత్తమం. చర్మం మీది కణాలు తెగిపోవడం లేదా విడిపోవడం వల్ల చారలు ఏర్పడతాయి. కణాలు తెగడానికి కారణం శరీర బరువు పెరగడం. అందువల్ల శరీరం కావలసిన దానికన్నా ఎక్కువ బరువు పెరగకుండా చూసుకోవాలి. ముఖ్యంగా అతిగా తినడం విరమించాలి. కొవ్వు పెంచే నూనె పదార్థాలు, తినడానికి పనికి వచ్చే ప్రతి పదార్థం తినకూడదు. నూనెతో శరీరాన్ని క్రమం తప్పకుండా మర్దన చేసుకోవాలి. అరచేతిలో నూనె పోసుకుని పొట్టమీద మెల్లగా రాసుకోవాలి. ఇలా చేయడం వల్ల చారలు ఏర్పడవు.

'ఇ' విటమిన్

'ఇ' విటమిన్ వున్న నూనె రాసుకుంటే చారలు రాకుండా ఎంతో ఉపయోగంగా ఉంటుంది. రాసే నూనెల్లో ప్లాసెంటా, కొలోజెన్, ఎలాస్టిక్ వంటివి లేకుండా చూసుకోవాలి. లేకపోతే మర్దన సమయంలో ఇవి చర్మం లోంచి శరీరంలోకి ప్రవేశించి రక్తాన్ని చేరతాయి. అప్పుడు అనవసర సమస్యలు మొదలవుతాయి. గర్భం ధరించిన కొంతమందికి జుట్టు దళసరిగా పొడుగ్గా పెరుగుతుంది. మరికొంతమందికి జుట్టు పెళుసుగా తయారై ఊడిపోతుంది. జుట్టు తడి ఆరిపోయి పొడిగా ఉన్నట్లయితే గోరువెచ్చని నూనె రాసుకోవడం మంచిది. జుట్టులో ఇటువంటి మార్పులు రావడానికి కారణం గర్భం కారణంగా శరీరంలో అధికంగా ఉత్పత్తయ్యే హార్మోన్లు. పొడి జుట్టు ఉన్నవారు క్రమం తప్పకుండా షాంపూతో శుభ్రం చేసుకుని కండీషనర్‌ను పెట్టుకోవాలి. జుట్టు మురికిగా, జిడ్డుగా ఉంటే తక్కువ గాఢత ఉన్న షాంపూతో తల స్నానం చేయడం మంచిది. అవకాశాన్ని బట్టి వారానికొకసారి బ్యూటీ పార్లర్‌కు వెళ్లాలి. వృత్తిపరంగా వారు జుట్టుకు ఇచ్చే ట్రీట్‌మెంట్ వల్ల జుట్టు పెరుగుదలలో చురుకుదనం వస్తుంది.

ప్రతిరోజూ స్నానం

వాతావరణం పొడిగా ఉన్న సీజన్‌లో అనుదినం స్నానం చేయాలి. చెమటలు పట్టే ప్రాంతాల్లో పౌడర్ రాసుకోవాలి. బాహుమూలల్లో, గజ్జల్లో, మోకాళ్ల వెనుక భాగాల్లో పౌడరు రాసుకోవాలి. పాదాలకు కూడా పౌడరు రాసుకుంటే పాదరక్షలు వాడినప్పుడు దుర్వాసన సమస్యలు ఉండవు. ➧ ఒకేసారి తినకుండా కొద్దికొద్దిగా ఎక్కువ పర్యాయాలు తినడం అలవాటు చేసుకోవాలి. ఎక్కువ సమయం ఆకలితో ఉండకూడదు. మసాలా, నూనె పదార్థాలు చాలా వరకు తగ్గించాలి. ➧ తాజా కూరగాయలు, పళ్లరసాల వంటివి తీసుకోవాలి. ఆహారంతోపాటు పళ్లు కూడా తినొచ్చు. మలబద్ధక సమస్యలు తలెత్తకుండా పీచుపదార్థాలు, ఆకుకూరలు బాగా తినాలి. మంచినీళ్లు ఎక్కువగా తాగాలి. బాగా పలుచని రేగుపళ్ల రసం లేదా ఒక చెమ్చాడు ఆలివ్ నూనె కూడా ఇందుకు ఉపయోగపడుతుంది. ➧ మందులు స్వంతంగా వేసుకోకూడదు. వైద్యుడి సలహా ప్రతి ఔషధానికి తప్పనిసరి. బలవర్థక విరేచనకారులు, ఐరన్ టానిక్కుల వంటివి అందరూ వేసుకోవచ్చున్నారని వేసుకోకూడదు. వదులుగా ఉండే దుస్తులే ధరించాలి. ➧ నెలలు నిండే కొద్దీ నిటారుగా నుంచోవడం మానకూడదు. వంగడం, ఏటవాలుగా ఉండడం వంటి పనులు చేస్తే వెన్నెముకపై భారం పెరిగి నడుంనొప్పికి దారితీయొచ్చు. నిశ్శబ్ద వాతావరణం గర్భిణీలకు ఎంతో అవసరం. ➧ కొన్ని నర్సింగ్‌హోముల్లో గర్భిణీలకు అవసరమైన శరీర వ్యాయామాలు చేయిస్తుంటారు. అటువంటి నర్సింగ్ హోమ్ అందుబాటులో ఉంటే డాక్టర్ల సూచన మేరకు వ్యాయామాలు చేయడం మంచిది. ➧ నొప్పులు వచ్చే సమయంలో గాలిపీల్చే వ్యాయామం ఎంతో లాభదాయకంగా ఉంటుంది. ఈ వ్యాయామం శరీరాన్ని ప్రసవానికి తయారు చేస్తుంది. అయితే ఇటువంటివి వైద్యుల పర్యవేక్షణలోనే చేయాలి. సొంతంగా చేయకూడదు. మాతృత్వం స్త్రీల పాలిట వరం. ప్రసవానంతరం తమ అందాలు తిరిగి పొందేవిధంగా జాగ్రత్తలు ముందునుండే తీసుకోవాలి.

★

అభ్యుదయ శక్తులకు నిత్య 'చిరస్మరణీయులు'

ప్రజోద్యమ నిర్మాతలు పామీరో టోగ్లియాట్టి (ఇటలీ), ఎర్నెస్ట్ థాలమన్ (జర్మనీ), మారిస్ థోరె (ఫ్రాన్స్), హారీపొలిట్ (గేట్‌బ్రిటన్), జువాన్ కెహెూ (అర్జెంటీనా), సేన్ కాటయామా (జపాన్) మానోవర్ మున్సో (ఇండోనేషియా), క్రిశాంటో ఎవాంజెలిస్టా (ఫిలిప్పైన్స్), ఎలాక్ట్రా ఎపోస్టోల- (గ్రీస్), ఫ్రాంజ్ హాన్నర్ (ఆస్ట్రేలియా) లాంటి మహోన్నతుల జీవిత చరిత్రలను ఎంతో స్ఫూర్తిదాయక రచనాశైలిలో ప్రసాద్ అందించారు. పై ప్రజానేతలైన విప్లవయోధులు కన్ను మూసేదాకా తాము ఎంచుకున్న ఆదర్శాల బాట తప్ప మరో చింతన లేని మహోన్నతులు. కాన్సన్‌ట్రేషన్ క్యాంప్‌లోనే మగ్గుతున్నా...హాన్నర్ అక్కడే మార్క్సిస్టు స్టడీ సర్కిల్స్ నిర్వహించిన తీరు, రహస్య పార్టీ ఉద్యమం, (పేజీ 55) స్పానిష్ రిపబ్లికన్ పోరాటంలో ఆస్ట్రియన్ కమ్యూనిస్ట్ పార్టీ చేయి కలపడం, హాన్నర్ నాయకత్వంలో 2వేల మంది కమ్యూనిస్టు యోధుల పోరాటాలు - వీరోచిత పాత్ర అధ్యయనం చేస్తుంటే సామాన్య పాఠకులకు సైతం స్ఫూర్తినిస్తాయి. పదుమూడు సంవత్సరాల వయస్సులోనే యువ కమ్యూనిస్టు లీగుతో సంబంధాలు ఏర్పటు చేసుకొని విప్లవోద్యమంలో ఉద్యమించిన విశిష్టమహిళ ఎలక్ట్రా ఎపోస్టోల. 1944 జూలై 26న 33 సం॥ వయసున్న గుర్తు తెలియని మహిళ మృతదేహాన్ని పరీక్షించాను. (డాక్టర్ రిపోర్టు) కత్తిలో ఆమె చర్మం ఒలచబడింది. తలమీద జుట్టును కాల్చేశారు. రొమ్ముపైన, చేతులమీద వాతలు.... బ్రతికుండగానే లోహపు తీగలకు, ఆమెను వేళ్లాడదీసినట్లు చెబుతున్నాయి. శరీరమంతా కొరడాలు, చైను దెబ్బల గాయాలు, అనేక చోట్ల కాల్చుల బొబ్బలు... నమ్మిన సిద్ధాంతాలకోసం గ్రీక్ వీర వనిత ఎలక్ట్రా మృత్యువును ఆహ్వానించినరీతి ఇది. (పేజీ 51).... క్రూర నిర్బంధాన్ని ఎదుర్కోవడం పార్టీ పున:నిర్మాణం, పార్టీ పత్రికల స్థాపన, గెరిల్లాదళాల ఏర్పాటు, సాయుధ పోరాటాల తీరు, పార్టీ క్రమశిక్షణ... వామపక్ష శక్తులన్నింటినీ ఏకం చేయటం రాత్రీ పగలు బేధం లేక నిరంతరం దళ దళానికీ తిరుగుతూ గెరిల్లా పోరాటానికి మనోవర్ స్వయంగా నేతృత్వం వహించడం (ఇండోనేషియా) (పేజీ 42) లాంటి గాథలు విప్లవ కార్యకర్తలకు స్ఫూర్తినిస్తాయి. వ్యక్తిగత హింసావాదం చేస్తూ సామ్రాజ్యవాదులకు భూస్వామ్య పెట్టుబడిదార్లకు కొమ్ముకాసే అరాచక శక్తులు వారికి వత్తాసు పలికే ఇక్కడి పెద్దన్నలూ! పై వారి చరిత్రలు సూత్రబద్ధంగా అధ్యయనం చేస్తే ఏది విప్లవమో! ఏది విద్రోహమో తెలుస్తాయి. వామపక్ష కార్యకర్తలకు ఇది కరదీపిక.

చిరస్మరణీయులు -కె.యస్.ఆర్. ప్రసాద్,

ప్రతులకు: ప్రజాశక్తి బుక్‌హౌస్ అన్ని బ్రాంచీలు.

-తంగిరాల చక్రవర్తి

కొత్త పుస్తకాలు

నవీన విశ్వరూప శిల్పి

కాలు కదలదు. చేయి పనిచేయదు. కూర్చోనూ లేదు. పడుకోనూ లేదు. కనీసం మాట కూడా మాట్లాడలేడు. ఇలా ఏ దేహాంగాలు పని చేయని వారు.. ఏం చేస్తారు? తమ దుస్థితికి చింతిస్తూ.. తనకు తానే భారమై...చావుకు ఎదురు చూస్తూ.. వేదనతో గడపేయడం తప్ప సాధారణంగా అయితే ఏమీ చేయలేరు. కానీ...మరణానికి సవాల్‌గానూ.. మానవాళికి వెలుగుగానూ భాసిస్తూ విశ్వాన్నే విభ్రమ పరుస్తున్నాడో వ్యక్తి. ఆయనే స్టీఫెన్ హాకింగ్. అసామాన్యుడుగా వేనోళ్ల కీర్తిని పొందుతున్న ఆయన చెక్కు చెదరని ఆత్మవిశ్వాసంతో...మొక్కవోని దీక్షాదక్షతలతో ఆదర్శానికే స్ఫూర్తినిస్తున్నాడు. మొదట్లో మొద్దబ్బాయిగానే పేరు పొందినా మూడో తరగతిలో మాత్రం బాలమేధావిగా బహుమతినందుకున్నాడు. కంప్యూటర్ అంటే పెద్దగా తెలియని రోజుల్లోనే 1958లో తన 16వ ఏటనే కంప్యూటర్ నమూనా రూపొందించాడు. హైస్కూలు చదువయ్యాక ఉన్నత విద్యల కోసం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో చేరాడు. గణిత, భౌతిక శాస్త్రాల్లో స్థాయికి మించిన ప్రతిభను కనబరుస్తున్న కాలంలోనే ఆయనకు మోటారు న్యూరాన్ వ్యాధి వచ్చింది. ఈ నాడీమండల వ్యాధి శరీరాన్నంతా కబళించింది. ఆయనకు 21 వ సంవత్సరం వచ్చేనాటికి ఒక్కో అవయవం క్రమంగా చచ్చుబడిపోవడం ప్రారంభమైంది. ఆపై ఆయన మాట కూడా పడిపోయింది. మరో రెండేళ్లకు మించి బతకడు అని డాక్టర్లు తేల్చేశారు. అయినా నాటి నుంచీ తన మానసిక బలంతో మరణానికే సవాల్‌గా నేటికీ సజీవంగానే ఉన్నాడు స్టీఫెన్. ముగ్గురు పిల్లలకు తండ్రిగా బాధ్యతలు నిర్వహిస్తూనే శాస్త్రవేత్తగా అద్భుతాలు ఆవిష్కరిస్తున్నాడు. తన భావాలకు అనుగుణంగా తిరిగే కుర్చీ చక్రాలు, ఆ భావాలను అక్షర రూపంలోకి మార్చే పరికరం 'ఈక్వలైజర్' సహాయంతో తన శాస్త్రీయ గమనాన్ని కొనసాగిస్తున్నాడు.

తన ఆవిష్కరణలతో కూడిన ఎన్నో పత్రాలు, పుస్తకాలు రాశాడు. 1988లో ప్రచురితమైన 'ఏ బ్రీఫ్ హిస్టరీ ఆఫ్ టైమ్' నాటికీ... నేటికీ... ప్రపంచమంతా బెస్ట్‌సెల్లర్‌గా రికార్డులు సృష్టిస్తూనే వస్తోంది. 2010లో రాసిన 'ద గ్రాండ్ డిజైన్' అనే పుస్తకంలో విశ్వం ఆవిర్భావం, దేవుడున్నాడా? అనే ఎన్నో అపరిష్కృత ప్రశ్నలకు జవాబు చెప్పాడు. పదిహేనువందల కోట్ల సంవత్సరాల క్రితం విశ్వం పుట్టిందని నిర్ధారించాడు. 'స్వర్గనరకాలు కట్టుకథలు..మరణానంతరం నిశ్చలమే...'అని చెప్పి దేవుడి ఉనికి గురించి కూడా తెలిపాడు. ఈ విధంగా తన వ్యక్తిత్వంతో మానవాళికీ.. ఆవిష్కరణలతో ప్రపంచానికీ వెలుగునిస్తూ వ్యక్తిచేతన నుంచి విశ్వచేతన స్థాయికి ఎదిగాడు హాకింగ్. ఇంతటి మహిమాన్వితుడి జీవితాన్ని అందరికీ అర్థమయ్యే రీతిలో తెలుగులో అందిస్తున్న ఈపుస్తకాన్ని చదవని వారు ఎంతో కోల్పోతారు.

నవీన విశ్వ రూపశిల్పి స్టీఫెన్ హాకింగ్- రాజారు రామకృష్ణా రెడ్డి,

పేజీలు : 75, వెల : రూ.35/-,

ప్రతులకు: విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌజ్.

- ఎన్. మదనయ్య



జవాబు: 1.top, 2. Pear, 3.rabbit, 4. Ten, 5.tap, 6.present.

పూరించేద్దాం

హాయ్ నేస్తాలూ... మీకు ఇంగ్లీషు బాగా వచ్చంట కదా. అయితే ఇక్కడ అరు బొమ్మలున్నాయి. ఇంగ్లీషులో వాటి పేర్లను ఖాళీల్లో పూరించాలి. మీరు ఎన్ని పేర్లను రాయగలిగితే అన్ని మార్కులొస్తాయన్నమాట.
రెడీనా...

క్లిక్...క్లిక్...

నేస్తాలూ...ఈ బొమ్మలో ఒక బుల్లి అబ్బాయి వున్నాడు చూశారుగా. ఇప్పుడు పెద్ద హీరోలెండి. ఇంతకీ ఈ బుడతడు ఎవరనుకుంటున్నారు? తన పక్కన వున్నదెవరు? చెప్పుకోండి చూద్దాం.



దారి చెప్పగలరా!

హాలో... ఇక్కడ పప్పీ, పిగ్గీ, పోనీ వున్నాయి. అవి బాగా ఆకలిగా వున్నాయి. ఎదురుగా వాటికెంతో ఇష్టమైన ఆహారం కూడా వుంది. కాకపోతే ఆహారాన్ని చేరడానికే గజిబిజి దారులు అడ్డుగా వున్నాయి. మీరు ఏం చేయాలంటే... ఈ మూడూ ఆహారాన్ని చేరే దగ్గర దారి ఏదో చెప్పాలి.

చుక్కలు కలిపేద్దాం

ఫ్రెండ్స్! ఇక్కడ చుక్కల్లో ఏముందో చెప్పగలరా. ఏంటి, తెలీడంలేదా! మరి అదేంటో తెలియాలంటే 1 నుంచి 31 వరకు చుక్కలు కలిపేయాల్సిందే!



రంగులు అద్దితే పోలా

బుజ్జాయిలూ...ఈ బొమ్మ చాలా అందంగా వుంది కదా. దీనికి మీరు కనక రంగులు అద్దారనుకోండి. సూపర్‌గా వుంటుంది.

ఆ ఒక్కటి ఏది?

చిన్నారులూ... ఇది ఓ రైతు పశువుల పాక. ఇందులో అన్నీ పెంపుడు-జంతువులే. ఒక్కటి తప్ప. ఆ ఒక్కటి ఏదో మీరు కనిపెట్టాలి.



జవాబు: డ్రాగన్





జవాబు: పడవ, చేప, పన్ను, తాడు, పక్షి, బూటు, నీటి చుక్క

7 తేడాలు ఏవబ్బా..

ఫ్రెండ్స్! ఈ రెండు బొమ్మలూ చూడ్డానికి ఒకేలా వున్నా ఇందులో ఏడు తేడాలున్నాయి. మరి అవేంటో గుర్తించండి చూద్దాం.

ఎన్ని? ఏవి?

హాలో...ఏంటలా చూస్తున్నారు? ఇక్కడ ఏముందనా! ఇక్కడ కొన్ని ప్రాణులున్నాయి. అవి మొత్తం ఎన్ని? ఏవేంటో చెప్పాలి. మరి రెడీనా...



(జవాబు: ఏనుగు, కుందేలు, చేప, గబ్బిలం, కుక్క ఎలుగుబంటి, బాతు, పిల్లి, గొర్రె)

మాటల కోట - 66

రూపకల్పన : కర్లపాలెం



అడ్డం :

1. బహుమానం (3)
2. చలనచిత్రం (3)
4. ఆట, హంస (2)
5. ఇదీ ధరే! (3)
7. పి.వి నరసింహారావుని పార్లమెంటుకి పంపిన రాయలసీమ నియోజకవర్గం (3)
9. కాటకానికి ముందు వచ్చేది (3)
11. తరువాత (4)
13. కచటతప మైనస్ కటత (2)
14. ఇది లేకుండా పద్యము అర్థం చేసుకోవటం కష్టమే. చెదిరిపోయింది (6)
16. సినిమాతార, పూవు (2)
17. కూర వండడానికి ఈ ద్రవం కావాల్సిందే (2)
18. కువలయములోని వృత్తము (4)
20. అమృతం (2)

నిలువు :

1. పిసినారితనం (3)
2. వికృతమైన చిలుక (3)
3. రాధాదేవి మానస చోరుడు (4)
6. మూడు రంగుల జెండా (7)
8. ఉద్యానవనం పొట్టిదై చెదిరిపోయింది (3)
10. ఇంగ్లీషు హామీ (3)
11. ఎక్కితే ఆరోహణ. దిగితే? (5)
12. బంగ్లాదేశ్ రాజధాని (2)
13. సంస్కృతంలో పని (2)
15. మాలలేని ఛందస్సు చెదిరిపోయింది (3)
17. కర్నూలు కాటన్ (2)
18. చంపు ! (2)
19. 'యరలవ' ముందు సగం (2)

మాటలకోట - 65 జవాబు

	1 మ	న	2 సు		3 ఆ	మ	ని	
4 జ			మ		ద			5 చే
న			6 తి	7 మి	రం			ప
8 తా	లూ	9 కా		డి		10 బై	తు	లు
		లే		సి		రా		
11 స్వా	మీ	జీ		పా		12 గి	నం	13 కో
తం			14 కా	టు	15 క			ణా
త్ర్యం			జ		త్తె			ర్క్
	16 జా	కా	లీ		17 ర	త్నా	లు	



అందమైన నర్సు

అప్పారావు: అరేయ్! మా అత్తకూతురితో ఎప్పుడు మాట్లాడాలన్నా తప్పించుకు తిరుగుతోందిరా.

తిప్పారావు: ఏం చేస్తుందేంటి?

అప్పారావు: ఆసుపత్రిలో నర్సు!

తిప్పారావు: అయితే ఇంకేం కాలో చెయ్యో విరగ్గొట్టుకొని అదే ఆసుపత్రిలో చేరు.

క్రమం తప్పని చెల్లింపు

అజయ్: ఏం రోయ్! గతంలో పెళ్లామంటే ఆమడదూరంలో ఉండేవాడివి. విడాకులు తీసుకున్న తరువాత భరణం రంచన్‌గా చెల్లిస్తున్నావేంటి కథ?

విజయ్: వాయిదా ఎప్పుడు అందకపోతే అప్పుడు వచ్చి కలిసి ఉందామండీ అని అంటుందేమోనని భయం రా బాబూ !!

- సత్య

ఒంటె తెలివి

గాడిద, ఒంటె మంచి స్నేహితులు. ఎక్కడికెళ్లినా కలిసే వెళ్లేవి. ఓసారి వాటికి ఎక్కడా ఆహారం దొరకలేదు. రెండూ బాగా ఆకలిగా వున్నాయి. అందుకని అవి నదికి ఆవల వున్న పండ్ల తోటలోకి వెళ్లి, కడుపు నిండా ఆరగించాయి. కడుపు నిండే సరికి సంతోషంగా అక్కడే కూర్చుని బోలెడన్ని కబుర్లు చెప్పకున్నాయి. గాడిదైతే అలాంటి రసభరిత ఫలాలను అంతకు మునుపు ఎప్పుడూ తినకపోవడంతో మరింత సంతోషంగా వుంది. తల పైకెత్తి పెద్దగా ఓండ్ర పెట్టింది.

దాని అరుపు ఎలా వుందంటే పక్కనే వున్న ఒంటె కూడా భరించలేక చెవులు మూసుకుంది. లోలోన ఒంటెకు భయంగానే వుంది. ఆ అరుపు విని తోటమాలి వచ్చి ఎక్కడ తంతాడోనని. అదే చెప్పింది

"మిత్రమా! నువ్వు అలా అరవొద్దు. తోటమాలి వస్తే దుడ్డుకర్రతో ఇద్దరికీ పెళ్లి చేస్తాడు. కాస్త నీ సంతోషాన్ని నియంత్రణలో పెట్టుకో" అంది.

అయినా సరే గాడిద ఆగలేదు. పైగా మరింత పెద్దగా అరవసాగింది.

"మిత్రమా! చెప్తే వినిపించుకోవే! తోటమాలి వచ్చి పండ్లు తిన్నందుకు ఇద్దర్నీ తంతాడు. కాస్త ఆ అరుపు ఆపు" అంది.

"అవునా...వస్తే రానీ. నాకేంటి?! ఏం ఆయనలాగా మనం పరుగుతీయలేమా! అయినా వచ్చి ఏం చేస్తాడంట తోటమాలి?" అంటూ మళ్లీ అరవసాగింది.

"అయ్యో! నీకు ఎంత చెప్పినా అర్థంకాదెందుకు? అతని తోటలో పండ్లు తింటే కోపం రాదా! మనం ముందు ఇక్కడి నుంచి బయటపడదాం పద. తర్వాత నువ్వు నీ ఇష్టం వచ్చినంత సేపు అరుద్దువుకాని" అంది ఒంటె.



"ఓసోస్! నాకు కడుపు నిండుగా తినేసరికి చాలా సంతోషంగా వుంది. ముందు నన్ను పెద్దగా అరవనీ" అంటూ మళ్లీ మొదలెట్టింది.

ఈలోగా తోటమాలి దుడ్డు కర్ర తీసుకొని పరుగెత్తుకుంటూ వచ్చాడు. అతణ్ణి చూసిన గాడిద చటుక్కున చెట్ల చాటున నక్కింది. కానీ ఒంటె బాగా పొడవుగా వుండడంతో వెంటనే దాక్కోలేకపోయింది. ఆ తోటమాలి దాన్ని అడ్డగోలుగా బాదాడు.

"ఏమే! తేరగా దొరికిందంటే నా తోట? అడ్డమైన జంతువులన్నీ వచ్చి తోటలో పడి తెగ తెంటున్నాయి. అయినా ఇదేమైనా నీ తాతగాడి తోటనుకున్నావా?" అంటూ కొట్టేశాడు.

తనను కొట్టినందుకు కాదుకానీ తిట్టినందుకు చాలా బాధపడింది ఒంటె. తనను తిట్టినా పర్వాలేదు. తన తాతను తిట్టడం ఒంటెకు కష్టంగా అనిపించింది. ఎలాగో తప్పించుకుని బయటపడింది. తనకు ఆ దుస్థితి కలిగించి పారిపోయిన గాడిద మీద ఎంతో కోపం వచ్చింది ఒంటెకు. ముక్కుతూ మూలుగుతూ కుంటుకుంటూ నది ఒడ్డుకు చేరింది. అప్పటికే అక్కడికి వచ్చిన గాడిద దాని కోసమే ఎదురుచూస్తున్నట్టు...

"వచ్చావా! మిత్రమా రా!! నేను నీ కోసమే చూస్తున్నా. ఇద్దరం కలిసే వచ్చాం. కలిసే వెళదాం. పద ఎలాగో శక్తి కూడదీసుకొని ఆవలి ఒడ్డుకు వెళితే ఇంటి దగ్గర విశ్రాంతి తీసుకోవచ్చు.... అయినా ఆ తోటమాలి బానే కొట్టినట్టున్నాడే..." అంది ఏమీ ఎరగనట్టు.

ఒంటె ఏం మాట్లాడకుండా....ఒడ్డు దాటడానికి సిద్ధంకాసాగింది.

"మిత్రమా! నేను ఈ నది దాటలేనని నీకు తెల్సుకదా. కాస్త నీ నొప్పుల గురించి మర్చిపోయి నన్ను ఎక్కించుకొని ఆవలి ఒడ్డుకు తీసుకెళ్లవూ" అంది.

గాడిద మీద పగ తీర్చుకునే అవకాశం వచ్చిందనుకున్న ఒంటె సరేనంది. మెల్లగా గాడిదతో సహా నది మధ్యలోకి వచ్చింది. అప్పుడు నీళ్లలో గంతులు వేయసాగింది.

అంతే గాడిద భయపడిపోయి..."మిత్రమా! ఇలాగైతే నేను నదిలో పడిపోతాను. చచ్చిపోతాను. కాస్త నీ గంతులు ఆపు" అంది.

అప్పుడు ఒంటె గాడిదతో "మనం పండ్ల తోటలోకి వెళ్లినప్పుడు నువ్వు ఓండ్రపెట్టావు. ఏమంటే కడుపునిండా తిన్నాక ఓండ్రపెట్టడం అలవాటన్నావు. అలాగే నాకు నీళ్లను చూస్తే ఎక్కడ లేని సంతోషం వేస్తుంది. నీళ్లల్లో గంతులు వేయడం నాకలవాటు" అంది.

దాని గంతులకు గాడిద పట్టు తప్పి నీళ్లలో పడి కొట్టుకుపోయింది. ఒంటె మాత్రం ఒడ్డుకు చేరింది.

*



మ్యావ్... ఏం రంగులద్దారు!

పనిలేనివాడు పిల్లి తల గొరిగాడని పెద్దలు అంటుంటారు. అలాగని ఇక్కడ పిల్లులకు వేసిన రంగులు చూసి పనిలేనివాడు పిల్లులకు పెయింటింగ్ వేశాడనుకుంటున్నారా? అదేం కాదు బాస్! అసలు పిల్లులకు రకరకాల డిజైన్లలో రంగులు వేయడమే పెద్ద పని. దీనికి బోలెడంత డిమాండ్ కూడా వుంది. ఇదిగో మీరు చూస్తున్న డిజైన్లలో కొన్ని వేయడానికి 15000 డాలర్లు చెల్లించాల్సి వుంటుంది తెల్సా! అంత ఖర్చుచేశాం కదా అని అది పర్మినెంటుగా వుండిపోదు. మళ్లీ మూడు నెలలకే తిరిగి వేయించుకోవాలి. యజమానులకు అంత డబ్బు కట్టడం కష్టం కాదు కానీ రంగులు వేసినంత సేపు కదలకుండా కుర్చీల్లో కూర్చోడమే పిల్లులకు కష్టంగా వుందట. ఎవరి బాధలు వారివి. ఏం చేస్తాం?!